# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 274 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 16-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




**బిహార్ ఫలితాన్ని గౌరవిస్తున్నాం.. మా పోరాటం ఆగదు: ఖర్గే**



**కాంగ్రెస్ పార్టీకి బలముంటే అజారుద్దీన్‌కు టికెట్ ఎందుకివ్వలేదు..?**

## అమెరికాలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది: ఫోర్డ్ సీఈఓ

ప్రఖ్యాత ఆటోమెుబైల్ సంస్థ ఫోర్డ్ లో ఉద్యోగాల కొరత ఏర్పడినట్లు ఆ సంస్థ సీఈఓ జిమ్ ఫార్లీ పేర్కొన్నట్లు ఫార్చ్యూన్ నివేదిక తెలిపింది.



ప్రఖ్యాత ఆటోమెుబైల్ సంస్థ ఫోర్డ్ లో ఉద్యోగాల కొరత ఏర్పడినట్లు ఆ సంస్థ సీఈఓ జిమ్ ఫార్లీ పేర్కొన్నట్లు ఫార్చ్యూన్ నివేదిక తెలిపింది. ఫోర్డ్ సంస్థలో మిగతా 2లో

## విమానంలో పాలస్తీనియన్ల నిర్బంధం.. 12 గంటలపాటు..

ప్రయాణ పత్రాల సమస్యల కారణంగా తొమ్మిది నెలల గర్భవతి సహా 150 మందికి పైగా పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికా అధికారులు విమానంలోనే నిర్బంధించారు.



ప్రయాణ పత్రాల సమస్యల కారణంగా తొమ్మిది నెలల గర్భవతి సహా 150 మందికి పైగా పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికా అధికారులు విమానంలోనే నిర్బంధించారు. వారు ప్రయాణించిన విమానాన్ని దాదాపు 12 గంటలకు పైగా నిలిపివేయడంతో మిగతా 2లో

### బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని
## వెంటనే మార్చండి



- కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్
- బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ
- ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న
- కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. శుక్రవారం ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై మిగతా 2లో

### వారు సమాజానికి అత్యంత ప్రమాదకరం..
## ప్లానెట్ కిల్లర్స్ బాగుంది

### ముఠాల మూలాలు తేల్చండి..

విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్

ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం

నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక

పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ



విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై మిగతా 2లో

### పరకామణి కేసులో విచారణ పేరుతో
## సతీష్ ను బెదిరించిన ప్రభుత్వం

### ప్రభుత్వ వేధింపులతోనే సతీష్ మృతి

ఇది ముమ్మాటికీ చంద్రబాబు సర్కారు హత్యే: భూమన

సతీష్ కుమార్ మృతిపై సీబీఐ విచారణ జరిపించాలి

తిరుమల పరకామణికి సంబంధించిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న టీటీడీ మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ ప్రభుత్వ ఒత్తిడి, బెదిరింపుల కారణంగానే మృతి చెందారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు.



తిరుమల పరకామణికి సంబంధించిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న మిగతా 2లో

### తెలంగాణకు వచ్చే డిసెంబర్ 9వ తేదీ
## చాలా కీలకం

**సానుభూతి కంటే.. స్థానికత గెలిచింది!**

**వరుస ఓటములకు చలించని తత్వం..**

**కేసీఆర్ గురించి అందుకే మాట్లాడను**

**ఈ గెలుపు నా బాధ్యతను మరింతగా పెంచింది**

కేసీఆర్ రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనందువల్ల ఆయన గురించి మాట్లాడబోనన్న రేవంత్

కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని సూచన

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 8 వ తేదీన రెండో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధికి సాధించాలన్న లక్ష్యంతో రూపొందించిన తెలంగాణ రైజింగ్-2047 దార్శనిక పత్రాన్ని వచ్చే డిసెంబర్ 9 వ తేదీన ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రోడ్ మ్యాప్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ -2025 నిర్వహణ తదితర అంశాలపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

.రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రూపొందించే పాలసీ ఆధారంగానే భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోవడానికి వీలవుతుందని, విధానపరమైన ప్రణాళిక ఉంటే పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుందని చెప్పారు.

పాలసీ డాక్యుమెంట్ ప్రభుత్వంలోని శాఖల వారిగా ఉండాలని, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 లో ఆయా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.



రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు. అయితే కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని హితవు పలికారు.వారి తీరు మారకుంటే ప్రజలు ఎలా అంగీకరిస్తారన్న విషయం అర్థం చేసుకోవాలని అన్నారు

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 8 వ తేదీన రెండో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధికి మిగతా 2లో

### మెదక్ అంటే "నెక్స్ న్యూయార్క్" అనుకున్న.. కానీ
## పరిస్థితి దయనీయంగా ఉంది

"కర్మ హిట్స్ బ్యాక్"... జూబ్లీహిల్స్ ఫలితాల నేపథ్యంలో కవిత ఆసక్తికర ట్వీట్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

24 వేల ఓట్లతో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

ఈ తరుణంలో చర్చనీయాంశంగా మారిన కవిత ట్వీట్

"కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.



జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె 'ఎక్స్' వేదికగా చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఎవరి పేరును గానీ, ఏ పార్టీ పేరును గానీ, ఏ అంశాన్ని గానీ ప్రస్తావించకుండా ఆమె కేవలం మూడు పదాల్లో ట్వీట్ చేయడం గమనార్హం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరుణంలో ఆమె ఈ ట్వీట్ చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మిగతా 2లో

### విశాఖలో టూరిజం పెరగాలంటే
## ఆంక్షలు ఎత్తివేయాలి



- విశాఖలో టూరిజం అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్న ఆసక్తికర వ్యాఖ్యలు
- రాత్రి 10 దాటితే బీచ్?లో పోలీసు కేసులేంటని ఆగ్రహం
- రాష్ట్రంలో అక్రమ లేఅవుట్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అయ్యన్న
- గత ఐదేళ్లలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని విమర్శ మిగతా 2లో

### అనుమతులు లేని ర్యాలీ.. రాజమండ్రిలో
## మాజీ ఎంపీ మార్గాని భరత్‌పై కేసు




- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తుందని ఆరోపిస్తూ.. రాష్ట్ర వ్యాప్త నిరసనలకు వైసీపీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.
- కొన్ని ప్రాంతాల్లోని పరిస్థితులను బట్టి పోలీసులు వైసీపీ నిరసనల ర్యాలీ లకు అనుమతి ఇవ్వలేదు. మిగతా 2లో

### అనుసరించడం కాదు..
## ముందుండి నడిపిద్దాం

**ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అనుసరించడం కాదు..**

**మనమే ముందుండి నడిపిద్దాం**

**బ్రిడ్జిగా ఉండాలి.. అడ్డంకి కాకూడదు..**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ - ఉద్యోగాల భవిష్యత్తు - సవాలును అవకాశంగా మార్చుకోవడం అనే అంశంపై సిఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రాంగణంలో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

రీస్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ ద్వారా రేపటి ఉద్యోగాలకు అనువైన ఎకోసిస్టమ్ నిర్మించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యూచర్ స్కిల్స్ ప్రాజెక్ట్ ఇప్పటికే ప్రారంభమైందని గుర్తు చేశారు.

ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టైనబుల్ టెక్నాలజీ మీద కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు.

ఏఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా ఉందన్నారు



ఏఐ ఎథిక్స్, డేటా స్టోరీటెల్లింగ్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, సస్టైనబుల్ టెక్నాలజీ మీద కూటమి ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. ఏఐ శిక్షణ, నైతిక పర్యవేక్షణ, మానవ యంత్రాల సహకారంతో 2025నాటికి ప్రపంచవ్యాప్తంగా 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని ఒక అంచనా ఉందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను అనుసరించడం కాదు.. దాన్ని మనమే ముందుండి నడిపిద్దామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆర్టిఫిషియల్ మిగతా 2లో

## సతీష్ మరణంపై సమగ్ర దర్యాప్తు జరగాలి



- టీటీడీ మాజీ ఏవీఎస్ఓ సతీష్ మరణంపై సమగ్ర దర్యాప్తు తప్పనిసరిగా జరగాలని బిజెపి నాయకుడు భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.
- సతీష్ ఆకస్మిక మరణంపై ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు.

టీటీడీ మాజీ ఏవీఎస్ఓ సతీష్ మరణంపై సమగ్ర దర్యాప్తు తప్పనిసరిగా జరగాలని బిజెపి నాయకుడు భాను ప్రకాశ్ రెడ్డి డిమాండ్ చేశారు.సతీష్ ఆకస్మిక మరణంపై మిగతా 2లో

# రైతులకు అధిక దిగుబడి నిచ్చే వైఎల్ఎం 146 నువ్వుల రకం పంపిణీ

పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తలతో జరిగిన కార్యక్రమం



**రంపచోడవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈరోజు అధిక దిగుబడి ఇచ్చే వైఎల్ఎం 146 నువ్వుల రకం రైతులకు అందజేశారు. కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త మరియు కేంద్రాధిపతి డాక్టర్ కె. రాజేంద్రప్రసాద్, విస్తరణ శాస్త్రవేత్త కె. ప్రవీణ్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు నువ్వుల విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ "వైఎల్ఎం146 నువ్వుల రకం ఇతర రకాలతో పోలిస్తే అత్యధిక దిగుబడి ఇస్తుంది. ఈ విత్తనాలను తీసుకున్న రైతులు ఖచ్చితంగా సూచించిన విధానంలో సాగు చేయాలి. సస్యరక్షణ, వ్యాధుల నియంత్రణ, పురుగుల నివారణ వంటి విషయాల్లో ఎప్పుడైనా సందేహాలు ఉంటే వెంటనే మాతో సంప్రదించండి. కృషి విజ్ఞాన కేంద్రం ఎల్లప్పుడూ రైతుల పక్కనే నిలుస్తుంది" అని తెలిపారు. రంపచోడవరం, గంగవరం, దేవిపట్నం, రాజోమంగి మండలాల రైతులకు మొత్తం 130 నువ్వుల విత్తన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ చి. దేవి శ్రీనివాస్, రంప వి.వి.ఏ.టి మురళి కుమార్, స్థానిక రైతులు పాల్గొన్నారు. రైతులు శాస్త్రవేత్తల నుండి నేరుగా విత్తనాలు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ రకం ద్వారా మంచి దిగుబడి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అచ్యుత్ రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామంలో ఐటీడీపీ అధ్యక్షులు అన్నపురెడ్డి అచ్యుత్ రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అచ్యుత్ రెడ్డి పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారని గుర్తుచేశారు. వారి కుటుంబానికి పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం నుండి సుబ్రహ్మణ్యస్వామి సన్నిధిలో సప్తాహ మహోత్సవం







**శంఖవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** శంఖవరంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద షష్టి మహోత్సవాల్లో భాగంగా ఈనెల 17వ తేదీ సోమవారం నుండి 11వ సప్తాహ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ ప్రోత్సాహకులు దాసరి లోవరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం ఆలయ అర్చకులు సాయికుమార్ శర్మ దాసరి లోవరాజు శ్రీమతి కనక లక్ష్మీ దంపతులచే గణపతి పూజ నిర్వహించి, స్వామి,అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించి కల శ స్థాపన గావిస్తారు. అనంతరం సప్తాహ మహోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు. సప్తాహ మహోత్సవంలో సుమారు 30 గ్రామాల నుండి భజన సమాజ బృందాలు పాల్గొని వారం రోజులు భజన గీతాలు ఆలపిస్తారని తెలిపారు. షష్టి ఉత్సవాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని, స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని దాసరి లోవరాజు కోరారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేరేంటి ఆడ బిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట నవంబర్ 15.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డుకు చెందిన జి అనిత కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ నిరంతరం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీస మనోహర్, యాదగిరిగుట్ట పక్కన కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు భద్రత - మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**కామారెడ్డి, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ సూచనల మేరకు కామారెడ్డి జిల్లా దోమకొండ కేజీబీవీ! జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై శనివారం విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు (ఏ ఎం వి ఐ) రఫీ, స్నిగ్ధ, మరియు ఉదయ్ విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా %ూవీఎ×% ఉదయ్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలి. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టం కలిగించవచ్చు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు" అని అన్నారు. అలాగే తల్లిదండ్రులు హెల్మెట్ ధరిస్తేనే పిల్లలు కూడా అలవాటు చేసుకుంటారని గుర్తుచేశారు. యువత మాదకద్రవ్యాల ప్రలోభాలకు లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. తోటి విద్యార్థుల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలైనట్లు గమనిస్తే, వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. కళాశాల ప్రత్యేక అధికారి మంగమ్మ,కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనీ ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

# కామారెడ్డి జిల్లా ఉపాధి అధికారిగా మేకా కిరణ్ కుమార్.



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించిన ఉపాధి అధికారి కిరణ్ కుమార్ ఇటీవలే గ్రూప్ 1 లో నియమితులైన కిరణ్ కుమార్ ఉపాధి అధికారిగా బాధ్యతలు శనివారం స్వీకరించారు.

# కొత్తపల్లిలో పెద్ద ఎత్తున ఎర్రమట్టి దందా అధికారులు నిర్లక్ష్యం ఎందుకు?

చెరువు పక్కనే నిరంతర మట్టి తవ్వకాలపై స్థానికుల తీవ్ర ఆవేదన 'ఫిర్యాదులు చేసినా స్పందనే లేదు'









**గోకవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలోని పెద్ద చెరువు కట్ట పక్కనే గత కొన్ని రోజులుగా భారీ ఎత్తున ఎర్రమట్టి అక్రమ తవ్వకాల దందా ఆగడాలు పెచ్చరిల్లుతున్నాయి. జేసీబీలు, ట్రాక్టర్లు నిత్యం చెరువు ఒడ్డు పీకి మట్టిని తరలిస్తున్న దృశ్యాలు గ్రామస్తులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ యంత్రాలతో జరుగుతున్న ఈ తవ్వకాల వల్ల చెరువు కట్ట బలహీనపడే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. "ఈ చెరువు మా గ్రామానికి జీవనాడి. ఇలా మట్టిని తవ్వేసుకుంటే వర్షాలు పడ్డప్పుడు చెరువు కట్ట కూలిపోయే ప్రమాదం ఉంది. మా పంట పొలాలు, మా ఇళ్లు ఎంత ప్రమాదంలో ఉన్నాయో అధికారులకు తెలుసా?" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన సున్నా అధికారులు మౌనంగా ఎందుకు? గ్రామస్థులు చెబుతున్న మేరకు, గత నెల రోజులుగా పలుమార్లు మండల కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి పరిశీలన, తనిఖీ, చర్యలు జరగలేదు. "అక్రమం మన కళ్ల ముందే జరుగుతోంది కానీ అధికారులు రావడం లేదు. ఎవరు రక్షించాలి మా చెరువును?" అని బాధపడుతున్నారు.

**ప్రభావవంతుల ప్రమేయమా? ప్రజల్లో తీవ్ర అనుమానాలు**

అక్రమ తవ్వకాలు ఇదే వేగంతో కొనసాగుతుండగా అధికారులు మౌనంగా ఉండటాన్ని చూసి ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ఈ ఎర్రమట్టి రవాణాలో కొంతమంది ప్ర భా వ వ ం తు ల ప్రమేయం ఉన్నందుకే అధికార యంత్రాంగం నిశ్శబ్దంగా ఉంది" అని గ్రామస్తుల ఆరోపణ. మీడియా దృష్టిలోకి వచ్చినా చర్యలు లేకపోవడం బాధాకరం గ్రామస్థుల ప్రకారం "మా ఫిర్యాదులు పత్రికల్లో, మీడియాలో వచ్చినా కూడా అధికారులు కదలడం లేదు. ఇంత పెద్ద అక్రమం ఆగకుండా ఇలా సాగిపోవడం చూస్తూ వున్నాం."

**అధికారుల చర్యపై ప్రజల్లో ఎదురు చూపులు**

కొత్తపల్లి గ్రామంలో పెద్ద చెరువు పక్కన జరుగుతున్న ఈ ఎర్రమట్టి దందా రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. ఘటన స్థలంలో తీసిన ఫోటోలు, వీడియోలు గ్రామస్థుల ఆందోళనలకు బలాన్నిస్తున్నాయి.

**ఇప్పుడు ప్రజల ప్రశ్న ఒక్కటే:** "చెరువు కట్ట ప్రమాదంలో పడేంత వరకు అధికారులు మౌనంగానే ఉన్నారా? అక్రమ తవ్వకాలను ఆపేందుకు ఎప్పుడైనా చర్యలు ఉంటాయా?" ప్రభుత్వ యంత్రాంగం ప్రజల గళాన్ని విని తక్షణమే స్పందిస్తుందా అన్నది ఇప్పుడు మొత్తం గ్రామం ఎదురు చూస్తున్న ప్రశ్న.

# అంగరంగ వైభవంగా శ్రీదేవి,భూదేవి సమేత జనార్ధనస్వామి శాంతి కళ్యాణం





**ఆలమూరు, నవంబర్ 15(అఖండ భూమి న్యూస్):** కుటుంబసమేతంగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,వైభవంగా నారికేళచ్ఛేధన వద్ద జనార్ధనస్వామి, పాదాల విగ్రహాల ప్రతిష్ట.నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ మంగతాయారు దంపతులు వారి కుమారులు బండారు సచిన్ వేదసాహితి దంపతులు పూజ కార్యక్రమాలు నిర్వహించగా అర్చకులు ఖండవల్లి సూర్యనారాయణా చార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు అంగర రంగాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బండారు శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు పలువురు పాలకవర్గ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నారికేళచ్ఛేధన వద్ద జనార్దనస్వామివారి మూర్తిని నల్లా వెంకన్న అందజేయగా, పాదాల విగ్రహాన్ని ఏపుగంటి రమణయ్య దంపతులు అందజేశారు. వీటిని బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రతిష్టించారు. అనంతరం వాస్తు హోమం నిర్వహించారు. నవ జనార్ధన ఆలయాల్లో నాలుగవదయిన జనార్ధన స్వామి వారి ఆలయంలో జరిగిన శాంతి కల్యాణంలో పాల్గొనడం స్వామివారి అనుగ్రహమని బండారు శ్రీనివాస్ అన్నారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గము నుంచి విచ్చేసిన పలువురు కూటమి నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, గారపాటి శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, వంటిపల్లి సతీష్, ఈదల నల్ల బాబు, ఈదల రాంబాబు, సలాది (జెపి), కేతా రాంబాబు, చల్లా బాబి, బొక్క ఆదినారాయణ, చింతపల్లి సత్తిపండు, కట్టా రాజు, పడాల అమ్మి రాజు, తోట వెంకటేశ్వరరావు, నామాల సుబ్బారావు, చిన్నం సుబ్బలక్ష్మి, బొబ్బా రాంబాబు, డి విజయలక్ష్మి, అయినవిల్లి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేరస్తులు చంద్రబాబు దృష్టి నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరు : ప్రత్తిపాటి

పరకామణి సొమ్ము కాజేసిన దొంగలే టీటీడీ మాజీ ఉద్యోగి సతీష్ హత్యకు కారకులు

పరిటాల రవీంద్ర.. వై.ఎస్.వివేకా హత్యఘటనలు..సాక్షుల మరణాలే. వారి దురాగతాలకు నిదర్శనాలు

విశాఖ భాగస్వామ్య సదస్సు విజయవంతం.. పెట్టుబడుల రాక.. ఒప్పందాలు..ఉద్యోగాల కల్పనపై ప్రజల్లో చర్చ జరగకూడదన్న దుగ్ధకూడా సతీష్ హత్యకు కారణం

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం విలేకరులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం నిమిత్తం ప్రజలు మొక్కలు నాటాలని, వాటిని తమ సొంతపిల్లల్ని పోషించినట్టుగా పెంచి పెద్దవాటిని చేసి భావితరాలకు కాలుష్యరహిత రాష్ట్రాన్ని కానుకగా అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం స్వచ్ఛాంధ్ర %-% స్వర్ణాంధ్రలో పాల్గొన్న ఆయన పట్టణంలోని 22వ వార్డు గాంధీనగర్లోని చైతన్య స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం పచ్చదన పరిరక్షణపై వారితో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**హత్యలు.. హత్యా రాజకీయాల్లో వైసీపీది అందెవేసిన చెయ్యి..**

విశాఖ భాగస్వామ్య సదస్సు ఖ్యాతి రాష్ట్రానికి, చంద్రబాబుకు, దక్కకూడదు.. ప్రజల్లో పెట్టుబడులపై చర్చ జరగకూడదన్న దుగ్ధతోనే హత్యానేరాల్లో ఆరితేరిన అవినీతిపరులు టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీష్ ను చంపేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. హత్యలు.. హత్యా రాజకీయాల చరిత్ర ఎప్పటికప్పుడు కొత్తగా తిరగరాయడంలో వైసీపీది అందెవేసిన చెయ్యిఅని, గతంలో జరిగిన పరిటాల రవీంద్ర హత్య. వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యలు.. ఆయా ఘటనల్లో సాక్షుల మరణాలే అందుకు నిదర్శనమన్నారు. వారెన్ని కుట్రలు, హత్యలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి నుంచి తప్పించుకోలేరని, చేసిన తప్పులు వారిని వెంటాడుతూనే ఉంటాయన్నారు.. కూటమిప్రభుత్వంలో దోషులు ఎప్పటికీ తప్పించుకోలేరని, సతీష్ ను చంపినవారు చట్టప్రకారం శిక్షింపబడతారని, చంద్రబాబు దృష్టి నుంచి తప్పించుకోలేరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా రప్పిస్తున్న చంద్రబాబు నాయకత్వ పటిమను చూసి వైసీపీనేతలు ఓర్వలేకపోతున్నారని, ఆ క్రమంలోనే అలజడులు, అశాంతి సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి తెలిపారు.

**పారిశ్రామికవేత్తలకు ఏపీ గుర్తొచ్చేలా బ్రాండ్ ఏపీని చంద్రబాబు, లోకేశ్ లు ప్రమోట్ చేశారు..**

రాష్ట్రంలోని వనరులు, అవకాశాల్ని పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల దిగ్గజాలకు వివరిస్తూ విశాఖ భాగస్వామ్య సదస్సు సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పెట్టుబడులు, ఒప్పందాల సాధనలో తలమునకలయ్యారని ప్రత్తిపాటి చెప్పారు. దేశంలో ఎక్కడ పెట్టుబడి పెట్టాలన్నా తొలుత ఏపీ గుర్తువచ్చేలా జాతీయస్థాయిలో బ్రాండ్ ఏపీని ప్రమోట్ చేశారన్నారు. వారి కష్టం, తెలివితో అప్పుల పాలైన రాష్ట్రం ఆదాయవనరులకు కేంద్రంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడంతో పాటు, స్వచ్ఛత %-% శుభ్రతకు, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ఎదుట, లేదా వారికుండే ఖాళీ ప్రదేశాల్లో ఒక్క మొక్కైనా పెంచాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, పట్టణ సిఐ రమేష్, పాఠశాల డైరెక్టర్ గిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులున్నారు.

# తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా డస్ట్ బిన్నులో వేసే విధంగా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలి




**త్రిపురాంతకం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఎంపీడీవో జి రాజకుమార్ అధ్యక్షతన మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాము లో త్రిపురాంతకం మండల ఎంపీడీవో జి. రాజకుమార్ మాట్లాడుతూ త్రిపురాంతకం మండలం లో అన్ని గ్రామాలలో క్లాప్ మిత్రలు (గ్రీన్ అంబాసిడర్ )లు ప్రతి 250 కుటుంబాలకు ఒకరు చొప్పున వున్నారు వీరు రిక్షాలలో తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరం చెత్తలు తీసుకెళ్లాటానికి ఎరి కలర్, రెడ్. బ్లూ కలర్. డస్ట్ బిన్ లను తీసుకొస్తారు ప్రజా ఇంట్లో వున్నా చెత్తను వేరు వేరు గా ప్రజలు వేసేటట్లుగా మీరు అవగాహనా కల్పించాలి, వాటిని ఎస్ డబ్ల్యూ పి.సి షెడ్ కి తీసుకెళ్లి అక్కడ వాటిని వేరు చేసి వర్మీ కంపోస్ట్ ని నడప తొట్టిలలో తయారు చేయటం జరుగుతుంది, ఈ విధంగా చేసి సమాజం ను పచ్చధనం -పరిశుభ్రం గా ఉండేట్లుగా అందరు పూర్తి గా సహకరించాలని వెలుగు సిబ్బంది వివో ఏ లకు మరియు ఎస్ జి హెచ్.మెంబెర్స్ కి త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి %+%. రాజకుమార్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో ఎం. మురళి మండల కేంద్రం సిబ్బంది ఏవో. పి. సాంబశివరావు సీనియర్ అసిస్టెంట్ ఖాదరు ,జూనియర్ అసిస్టెంట్ దయాకర్ మండల్ వెలుగు ఏపి.ఎం ఎడ్వర్డ్ సీసీ ఆంజనేయులు పాల్గొనటం జరిగింది.

అఖండ భూమి

ఆదివారం 16-11-2025

# జాతీయ రహదారులపై దొంగతనాలు, దారి దోపిడీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర పార్ధి దొంగల ముఠాపై పిడి యాక్ట్ అమలు..!

14 తీవ్రమైన దోపిడీ దొంగతన కేసుల్లో నిందితుడికి నిర్బంధ ఉత్తర్వులు..

ఒక సంవత్సర కాలం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం..

తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి ... ఆక్ట్ తప్పదు..

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రహదారులపై దొంగతనాలు, దారి దోపిడీలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల దొంగతనాలకు పాల్పడుతూ ప్రజల్లో భయం, అసురక్షిత వాతావరణం సృష్టించిన అంతర్రాష్ట్ర పార్ధి దొంగల ముఠాపై కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఇప్పటికే 25.09.2025 న ముఠా సభ్యులు 1) కృష్ణ బాబు షిండే ఏ కృష్ణ కుమార్ షిండే, 2) నమ్‌దేవ్ ఏ రామ్‌కిషన్ భోస్లే ఏ రామ్‌దాస్, 3) రాథోడ్ అజిత్ రమేశ్ ఏ అజయ్ పైన పీడీ యాక్ట్ (పిడి యాక్ట్) అమలు చేయడం జరిగింది. ఇక అదే ముఠాకు చెందిన మరో ప్రధాన నిందితుడు భాస్కర్ భాపురావ్ చవాన్ ఏ భాస్కర్‌దాదా రావ్ చవాన్ 27 , సదాశివనగర్, గంధారి, తాడ్వాయి, పిట్లం , బీర్కూర్, మద్నూర్ పోలీస్ స్టేషన్లతో పాటు నిజామాబాద్ , నిర్మల్ జిల్లాలలో మొత్తం 14 ప్రమాదకర దోపిడీ , చోరీ కేసుల్లో నేరాలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రస్తుతం అతను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారు జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. సంతోష్ కుమార్ , యస్ఐ పుష్పరాజ్, గాంధారి యస్ఐ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు శనివారం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిందితులకు అందజేశారు. వారి నేరపూరిత చర్యలు సమాజంలో శాంతి-భద్రతలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నందున, ప్రజల రక్షణ కోసం పీడీ యాక్ట్ ప్రయోగించడం తప్పనిసరి అయింది అని అన్నారు. ఈ చట్టం ప్రకారం నిందితులు ఒక సంవత్సరం పాటు బెయిల్ లేకుండా జైలులోనే నిర్బంధంలో ఉండే అవకాశం ఉంది.

**జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ,..**

"ప్రజలకు హాని కలిగించేలా తరచూ నేరాలకు పాల్పడేవారిపై ఇకపై కఠిన చర్యలు తప్పవు అన్నారు. సమాజంలో అస్థిరత, భయం కలిగించే వ్యక్తులను నిర్బంధించేందుకు పీడీ యాక్ట్‌ను ఖచ్చితంగా అమలు చేస్తామనీ హెచ్చరించారు. నేరాలు మానుకుని, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని ఎస్పి తెలిపారు". నేరాలకు పాల్పడే ఎవరిపైనైనా ఇలాంటి చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ ఎలాంటి వెనుకంజ వేయదని ఎస్పీ స్పష్టం చేశారు.

# 2 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి

- ఎం.ఎం.హెచ్ ఎస్.ఆర్.ఐ ఇటీవల కాలంలో నిర్వహించిన ఎంపీహెచ్ఏడబ్ల్యూ (ఎఫ్), ల్యాబ్ టెక్నీషియన్,నర్సింగ్ ఆఫీసర్స్ ఫలితాలను వెంటనే వెల్లడించాలి

- 7 నెలల పి.ఆర్.సి బకాయిలను వెంటనే చెల్లించాలి



**అశ్వాపురం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అశ్వాపురం మండలం, 2 నెలల వేతనాలను చెల్లించడంతోపాటు ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలి కానీ ఇంతవరకు చెల్లించని యడల ది. 17-11-2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ముందుగా అశ్వాపురం మండల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సంకీర్తనకి సమ్మె పత్రం అందజేసిన ఏ.ఎన్.ఎమ్ మరియు ఎం.ఎల్.హెచ్ ఎ.పిల, ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కొంతకాలం నుండి నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలకు సంబంధించిన విషయంలో తరచుగా జాప్యం జరుగుతుంది. ఒకవైపు రెగ్యులర్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదినే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు విడుదల చేస్తున్నారు. కానీ తక్కువ జీతానికి పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు అందడం లేదు. ఒకవైపు శాలరీ విషయంలో వారు తీవ్రమైన వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో జీతాలు చెల్లించడంలో కూడా ఇంత వివక్షలో చూపడం ఏమాత్రం సమంజసం కాదనేది మా అభిప్రాయం. ప్రతినెల వారు చెల్లించవలసిన ఈ.ఎమ్.ఐ లు పెండింగ్లో పడి చెక్కు బౌన్స్ అవుతున్నాయి. తద్వారా వారి యొక్క సిబిల్ స్కోర్ పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్సనల్ లోన్ తో పాటు ఇతర లోన్స్ ఏదేని గ్యారంటీలోనే ఇస్తున్నారు. ఇటువంటి సమయంలో వారి యొక్క సిబిల్ స్కోర్ తగ్గినయెడల మరలా వారు లోన్ తీసుకోవడానికి అనర్హులు అవుతారు. వారి అత్యవసరమైన సమయంలో వారు తీవ్ర ఇబ్బందుల పడే అవకాశం ఉంది. సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన వేతనాలు ఇంతవరకు అందలేదు. కావున తమరు ఇట్టి విషయాన్ని పరిశీలించి ప్రతి నెల ఒకటవ తేదినే జీతాలు చెల్లించేలా గ్రీన్ ఛానల్ ద్వారా ఏర్పాట్లు చేయగలరని తెలంగాణ రాష్ట్ర ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియనన్, ఏఐటీయూసీ గా కోరుకుంటున్నాము. రెండు నెలల వేతనాలను చెల్లించడంతో పాటు గతంలో హామీ ఇచ్చిన హామీ ప్రకారం 7 నెలల పి ఆర్ సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని ఈనెల 10వ తేదీ వరకు వేతనాలు చెల్లించని ఎడల ది.17- 11- 2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తమరికి తెలియజేస్తూ దీనినే సమ్మె నోటీసుగా పరిగణించవలసిందిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఏ. ఎన్. ఎమ్లు మరియు ఎమ్. ఎల్.ఏ. హెచ్.పి లు ఇందిర, భిక్షమమ్మ,నాగమణి, శారద,రాజేశ్వరీ, దేవి, రాజ్యలక్ష్మి, భవాని, రాములమ్మ, రాజేశ్వరీ, శైలజ, వెంకటనరసమ్మ, స్వర్ణ, వెంకమ్మ, ప్రియ, మౌన్య,పూర్ణ,ప్రియ, అనిత తదితరులు పాల్గొన్నారు

# పదవి అలంకారం కాదు.. ఒక బాధ్యత

ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్త ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

అన్న ఎన్టీఆర్ ఆశయాలు.. సీఎం చంద్రబాబు స్ఫూర్తి మన లక్ష్యం

జగ్గంపేట నియోజకవర్గ మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా జగ్గంపేట, గండేపల్లి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పదవి ఒక అలంకారం కాదని.. దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవా భావంతో క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పంచాయతీలో గల పరిణయ ఫంక్షన్ హాల్ లో శనివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ%శీ% మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల 2632 మంది సభ్యుల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ పి రాజశేఖర్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, నియోజకవర్గ పరిశీలకులు ఎస్ వెంకటేశ్వరరావుహాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన విధంగా గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని200 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం చేశామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. నవీన్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ గ్రామాల్లో ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్థంగా, దీక్ష దక్షతలతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పండగ వాతావరణంలో నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్,బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముందు స్థానికరావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా పరిణయ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే నెహ్రూ ఆవిష్కరించారు. ఆయా మండలాలకు ఎన్నికైన అధ్యక్షులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కర్తవ్యాలపై నిర్దేశించారు. అనంతరం కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# కోట్లాది మంది భక్తుల సెంటిమెంటును దెబ్బతీసిన పాపాత్ములు



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే సహించం

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురుషోత్తమపట్నంలోని శ్రీ షిర్డిసాయి మందిర దత్త స్థూపం ప్రక్కన స్థలంలో దేశ చరిత్రలోనే అత్యంత విశిష్టత గల్గిన 29 అ?ల ఏకశిలపై చెక్కిన శ్రీపాదుల సాయినాధుల విగ్రహ స్థాపనకు సంబందించి శంఖుస్థాపన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మంపై, పవిత్రమైన తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైసీపీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కలుషితం చేసిన వ్యవహారాల్ని ప్రస్తుతం ఉన్న బోర్డు.. ఒక పాఠంగా తీసుకోని, భక్తుల విశ్వాసాన్ని తిరిగి పొందేందుకు నిరంతరం కృషి చేయాలని, అన్ని వర్గాల సమ్మతితో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారని జనసేన అధినే పవన్ కళ్యాణ్ పేర్కొంటే ఇందులో తప్పు ఎక్కడుంది అని ప్రశ్నించారు. ముఖ్యంగా మాజీ మంత్రి రోజా, అంబటి రాంబాబు ప్రతి విషయంలోనూ పవన్ కళ్యాణ్ పై విమర్శించటం అనావాయితీ మారిందని పేర్కొన్నారు. వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా విమర్శిస్తే సహించేది లేదని, విమర్శకు ప్రతి విమర్శ ఉంటుందనిహెచ్చరించారు.

**భక్తుల సెంటిమెంటును దెబ్బతీసిన పాపాత్ములు ...**

తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడి ప్రసాదం పవిత్రతను భ్రష్టుపట్టించిన వారి పాపాలు పండుతున్నాయని బాలాజి చెప్పారు. సీబీఐ విచారణతో నిర్ఘాంతపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని, వాస్తవాలను జీర్ణించుకోలేక వైసీపీ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారని మండి పడ్డారు. తిరుమల లడ్డూ అంటే కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ అని, ఆ సెంటిమెంట్ ను దెబ్బతీసిన వారు ఫలితం అనుభవించక తప్పని పరిస్థితి వస్తుందన్నారు. ఐదేళ్లు వ్యవస్థలను నిర్వీర్యం చేసిన గత వైసీపీ ప్రభుత్వ భ్రష్టత్వం... తిరుమల స్వామి లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిని సైతం కల్తీ చేసి మహా అపచారానికి పాల్పడ్డారని తెలిపారు. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారని, తప్పు చేసిన వారే తిరిగి విమర్శలకు దిగడం దొంగే .. దొంగ .. దొంగ అని అరిచినట్లు ఉందని ఎద్దేవా చేశారు. చేసిన తప్పుకు జైలు ఊచలు లెక్కపెట్టుకోవాల్సిన వారు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో శ్రీ షిరిడి సాయి మందిర అభివృద్ధి కమిటీ మెంబర్లు, బత్తినేని శ్రీనివాసరావు, సంగీశెట్టి బ్రహ్మం, బైరా సంజీవరాయుడు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన :ప్రత్తిపాటి





**చిలకలూరిపేట నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పట్టణములోని గడియార స్తంభం, మార్కెట్ సెంటర్ నందు జై భవాని భక్త బృందం నిర్వాహకుల ఆధ్వర్యంలో గురుస్వామి జొన్న శ్రీను చేతులమీదుగా 18 మెట్ల పడిపూజ, కలశ, అభిషేక కార్యక్రమాలు మరియు పడిపూజ కార్యక్రమాలు ఎంతో కనులపండుగగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి భవాని భక్త బృందం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుచే అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు జరిపించారు, అనంతరం భక్త బృందం వారు స్వామివారి తీర్ధప్రసాదాలను మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు అందచేశారు.

## శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన, వ్యాస రచన పోటీలు





**త్రిపురాంతకం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో శనివారం గ్రంథపాలకులు జి. రామాంజి నాయక్ ఆధ్వర్యంలో 58 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి,, ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించి, పుస్తకాల ప్రాముఖ్యత, విలువలు, జీవిత చరిత్రలు గురించి విద్యార్థులకు తెలియజేశారు, అనంతరం గ్రంధాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారి జీవిత చరిత్ర పై వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వ్యాస రచన పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త గొట్టిముక్కుల నాసరయ్య, ఉపాధ్యాయులు ఏడుకొండలు, జి. చిరంజీవి, బి. అనిల్, కె. వి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ డ్రైవర్ కు ఆర్థిక సహాయం అందజేసిన లారీ ఓనర్ అసోసియేషన్



**ఆలేరు నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ లారీ ఓనర్, డ్రైవర్ బాలరాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు శనివారం నాడు బాలరాజుకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి వలి, ఉపాధ్యక్షులు ఆలేటి అజయ్, నాయకులు పత్తి వెంకటేష్, ముక్క నరసింహ, గోపగాని రాఘవేందర్, బోడపట్ల రాజు, గోల్కొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17,18 లో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ముఖ్యుల సమావేశంలో శనివారం చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. 10వ తేదీన జరిగిన జిల్లా మహాసభలో జిల్లా సమస్యలను పోరాటానికి మధ్యాహ్న భోజన కార్మిక సంగం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని , రాబోయే మూడు సంవత్సరాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల మీద ఎలాంటి పోరాటాలు చేయాలి, ఇలాంటి ఉద్యమాలు నిర్వహించాలి కార్మికులకు రక్షణగా యూనియన్ ఎలా పనిచేయాలని నిర్ణయాలు చేయడానికి రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్క కార్మికులు ఈ నెల 17 18 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్ర మహాసభలలో పాల్గొని వాటిని జయప్రదం చేయాలని కామారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులకు విజ్ఞప్తి చేశారు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపాటు. జిల్లా నాయకులు కిష్టా గౌడ్, వెంకటేష్ ,సరస్వతి ,ప్రమీల, దుర్గయ్య, పరశురాములు, కిష్టయ్య ,రెడ్డి సోమలింగం, రామచంద్రం ,వాణి, రాజమణి, లావణ్య, సత్తయ్య, గంగారాం, భాస్కర్, జావేద్ ,షబ్బీర్, వీరేశం ,సాయిలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సారపాకలో ప్రభుత్వ భూమి కబ్జా

- ,అధికారుల మౌనం పై అనుమానాలు

- ఉన్నతాధికారుల పనితీరు పై మండి పడుతున్న స్థానిక ప్రజలు



**బూర్గంపాడు, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో మెయిన్ రోడ్డు మీద ఉన్న ప్రభుత్వ భూమి కబ్జా, గతంలో ఈ స్థలంలో యునాని ఆసుపత్రి ఉండేది ఈ స్థలాన్ని కొంతమంది కబ్జాదారులు ఆక్రమించి రేకుల షెడ్డు కూడా వేయడం జరిగింది ఈ ఘటన జరిగి రెండు రోజులు జరిగిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## బాపట్ల జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** శనివారం స్థానిక కర్లపాలెం ఉన్నత పాఠశాలను బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు, విద్యార్థుల యొక్క స్థాయిని పరిశీలించారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, పప్పు చెక్కలను, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న కే పి స్కూల్ ని, ఎంపీ రాజుపాలెం ఉన్నత పాఠశాలను కూడా ఆయన దర్శించారు. పాఠశాలను ఉన్నతగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకి సూచనలు ఇచ్చారు. మరియు విద్యార్థులకు సాంకేతిక విద్యను, నైతిక విద్యను కూడా విద్యార్థులకి బోధించాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 16-11-2025

## 2 వ గ్రేడ్ నుంచి 1 గ్రేడ్ కు ప్రమోషన్ పొందిన కార్యదర్శి వీరాస్వామిరెడ్డి



**కర్లపాలెం నవంబర్ 15 రిపోర్టర్ వినయ్ (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండలం యాజలి పంచాయతీ కార్యదర్శి గా ,పేరలి గ్రామ పంచాయతీ ఇంచార్జి పనిచేస్తున్న కోడూరు వీరాస్వామిరెడ్డి గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1 కు ప్రమోషన్ పొందారు.ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజని,సిబ్బంది గ్రేడ్ 1 పొందిన వీరాస్వామిరెడ్డి ని అభినందించారు.

## అనారోగ్య బాధితుల్ని కూటమిప్రభుత్వం మానవతా ధృక్పథంతో ఆదుకుంటోంది : ప్రత్తిపాటి

లబ్ధిదారుల యోగక్షేమాలు విచారించి మరీ వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించమని ముఖ్యమంత్రి చెప్పడం ప్రజలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు నిదర్శనం

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అనారోగ్య సమస్యలు, ఆపదలతో బాధపడే ప్రజల్ని కూటమి ప్రభుత్వం మానవథా ధృక్పథంతో ఆదుకుంటోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నాదెండ్ల, యడ్లపాడు మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి కూటమి నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) నగదు చెక్కుల్ని అందచేశారు. 24 మంది లబ్ధిదారులకు రూ.12.70 లక్షల విలువైన చెక్కుల్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల్ని స్వయంగా ఎమ్మెల్యేలు,మంత్రులు ప్రజలకు అందించి, వారి యోగక్షేమాలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం ప్రజలపై ఆయనకున్న ప్రేమాభిమానాలకు నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ప్రజలకు మెరుగైన వైద్యం.. అన్నిసమయాల్లో ఉచితంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గత పాలకులు నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిపెట్టిన ఆరోగ్య శ్రీ బకాయిల్ని చంద్రబాబు చెల్లించారని, ప్రజలకు అందించే వైద్యసేవల్లో లోపాలు, పొరపాట్లు లేకుండా చూడాలని ఆసుపత్రుల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసే ఆసుపత్రులు, సంస్థలపై కూటమి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్కు అంతరాయం

**యర్రగొండపాలెం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు వరకు ఆర్డిఎస్ వర్క్ సందర్భంగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయాం ఉంటుంది. కావున విద్యుత్ వినియెగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. విద్యుత్ శాఖ ఎర్రగొండపాలెం.



## నాతవరంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



**నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నాతవరంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక పీహెచ్సి వద్ద మొక్కలు నాటారు. అనంతరం జెడ్పీహైస్కూల్, ఎంపీయూపీ స్కూల్లో పరిసరాల పరిశుభ్రత చేసి అక్కడ కూడా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రతతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, కావున పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నాగభూషణం, డాక్టర్ ప్రసన్నకుమార్, ఏపిఎం పి.కనకరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ ఇ.దేవదత్తు, ఎంపిహెచ్ కే.రమణ, జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పిఎస్వి. వరహాలబాబు, ఎస్ జగన్నాథం, ఎస్ నాయుడు పీహెచ్సి సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ నిరసన

**యర్రగొండపాలెం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** దళిత గిరిజన మైనారిటీలపై దాడులను ఖండిస్తూ ఈనెల 18న మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం పోరాడాలని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరి పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు. మోడీ పాలనలో ఎస్సి, ఎస్టి, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. గిరిజనుల పొట్టకొట్టేలా, అడవిబిడ్డల హక్కులను హరించేలా అడవులను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు పాలకులు కుట్రలు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, వై వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ చిన్నారులు కార్తీకమాస వన విహారయాత్ర



**ప్రత్తిపాడు, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు ఆదేశాలతో ప్రీ ప్రైమరీ చిన్నారులు సుమారు 80 మంది మండలంలోని ఆంధ్ర అరుణాచలం రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయం సందర్శించి ఉసిరి చెట్టు నీడలో భోజనాలు చేసి శ్రీ రమణ మహర్షి వారి ఆలయం మరియు శ్రీ అపీత కుచంబ సమేత అరుణాచలేశ్వర స్వామి వారి ఆలయాలు సందర్శించి భజనలు,పాటలతో చక్కగా ఆనందించారు.శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ వనము,అన్నము పరం బ్రహ్మ స్వరూపాలని,వనభోజనాలు మనుష్యులను మానసిక ఒత్తిడులు నుంచి దూరంగా ఉంచుతాయని,బంధుమిత్రులతో ఆత్మీయ సంబంధాలు పెంచుతాయని,ఉసిరి చెట్టు,మారేడు చెట్టు రెండు ఉన్న చోట వనభోజనాలు చేస్తే మరి మంచిది అని పుణ్యప్రదం అని ఇంకా ఆరోగ్యమని,ఆశ్రమ నిర్వాహకులు శ్రీ రమణానంద స్వామి వారికి మరియు చిన్నారుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వరరావు,ఉపాధ్యాయినీ లు నాగజ్యోతి,సుజాత,వరలక్ష్మీ,ఆశారాణి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల భద్రత - సంక్షేమం కోసం ప్రక్షాళన దిశగా " ఆలా " పోరాటం

ఏపి బార్ కౌన్సిల్ ఎన్నికలకు " ఆలా " కూటమి సిద్ధం ..

ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా)






**రాజమహేంద్రవరం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** న్యాయవాదులకు ప్రత్యేక భద్రత చట్టం , ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు అమలు చేయాలని " ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ " ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో "ఆలా" అధ్యక్షులు ఎమ్. రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సంయుక్తంగా కోరారు . చట్టాలపై గౌరవం, న్యాయవ్యవస్థల పట్ల భయం లేకుండా రోజు రోజుకు నేర వ్యవస్థ బలంగా పెరుగుతుంది. ఈ కారణాలతో న్యాయవాదులకు భద్రత లేకుండా పోతుంది. న్యాయవాద కుటుంబాలకు రక్షణ లేకపోతుంది . వృత్తి ధర్మగా విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై విచక్షణా రహితంగా దాడులు జరుగుతున్నాయి . అనేక ఘటనల్లో సంఘ విద్రోహులు న్యాయవాదులను పాశవికంగా హత్యలు చేస్తున్నారు . న్యాయవాదుల ఆత్మస్థైర్యాన్ని భయపెట్టే విధంగా రెచ్చిపోతున్నారు . న్యాయవాదులకు కష్టమొచ్చినా అసాంఘిక శక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నా న్యాయవాదుల మోర, వారి కుటింబికుల ఆర్తనాదాలు వినే యంత్రాంగం పరిస్థితులు నేడు కానరావటం లేదు . కొన్ని పరిస్థితుల్లో న్యాయవాదులు ఇచ్చే పిర్యాదులను సైతం పట్టించుకోవటం లేదు. న్యాయవాదుల ఆత్మ స్థైర్యాన్ని బెదిరించుటకు ఇచ్చే కొన్ని కిరాయి ఫిర్యాదులకు స్పందిస్తున్న కొంతమంది పోలీసులు న్యాయవాదులను ఆకారణంగా వేదిస్తున్నారు . కొన్ని కొన్ని పరిస్థితుల్లో న్యాయవాదులపై అక్రమ కేసులు బనాయిస్తు మానసికంగా వేడిస్తున్నారు . న్యాయవాదులకు ఏర్పడే కష్టాలు , అవాంతరాలు, బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలకు మేము వున్నాము. అండగా నిలబడతాం అనే న్యాయవాద వ్యవస్థ ప్రస్తుతం న్యాయవాదులకు లేకపోవటం బాదాకరం . న్యాయవాదులకు, న్యాయవాద వృత్తికి ఒక అండగా, భరోసాగా వుండే న్యాయ వ్యవస్థను న్యాయవాదుల దరికి చేర్చటమే లక్ష్యంగా "ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ " అంతిమ లక్ష్యం అని తెలిపారు . "ఆలా" అధ్యక్షులు ఎమ్. వి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ సారథ్యంలో త్వరలో జరగబోవు ఆంధ్ర బార్ కౌన్సిల్ ఎన్నికలకు కొంతమంది ఆదర్శవంతమైన సమర్థులను " ఆలా " తరుపున పోటిలో నిలవటానికి ప్యానల్ ను సిద్దం చేస్తున్నట్టు "ఆలా" నుండి అధికారికంగా తెలిపారు . న్యాయవాద వృత్తి పూర్తిగా ఉపాధి మార్గం కాదు. లాభసాటి సంస్థ కాదు.అనేక ప్రజా సమస్యలు,రాష్ట్ర సమస్యలు, జాతీయ సమస్యలకు మేము సైతం అంటు త్యాగాలకు సిద్ధపడే వారు ఎవరైనా వున్నారు అంటే అది ముందుగా న్యాయవాదులే నని గుర్తుంచుకోవాలి . న్యాయవాదులకు ఒక భద్రత , భరోసాగా నిలబడే రకక్షణాలయం బార్ కౌన్సిల్ అని బావించాలి . న్యాయవాదుల ప్రధాన సమస్యలను , ఆర్థిక స్థితి గతులను పరిశీలించకుండానే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటి చేయు అభ్యర్థులు 1 లక్షా 25 వేలు దారావత్తు చెల్లించాలని జారి కాబడిన ఆదేశాలు న్యాయవాదులహక్కులను, స్వేచ్ఛను హరించే విధంగా వున్నాయని " ఆలా " ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది ఎమ్.వి. రాజారామ్ గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో 2000/- రుసుమును మాత్రమే చెల్లించే విధంగా ఆదేశాలను జారిచేయమని వాజ్యం దాఖలు చేసారు . న్యాయవాదుల భద్రత - సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఆవిర్భవించిన "ఆలా " ప్యానల్ నుండి త్వరలో జరగబోవు బార్ కౌన్సిల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని యావత్ న్యాయవాదులను వారు కోరారు .

న్యాయవాదుల సమస్య లపై "ఆలా " ప్రధాన లక్ష్యాలు .

(1) న్యాయవాదులకు ప్రత్యేక భద్రతా చట్టం యుద్ధ ప్రాతి ప్రదికన సాధిస్తాం .

(2) న్యాయవాదులకు - న్యాయవాద కుటుంబ సభ్యులకు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన ఉచిత వైద్య సేవలను సాధిస్తాం.

(3) న్యాయవాదులకు నామమాత్రపు ప్రభుత్వ ధరకే ఇంటి స్థలాల కేటాయింపును సాధిస్తాం .

(4) న్యాయవాదుల వాహనాలకు ఉచితంగా టోల్ ప్లాజా రుసుమును సాధిస్తాం.

(5) న్యాయవాదుల అరెస్ట్ కు ఖచ్చితంగా సంబంధిత న్యాయమూర్తులు వారి ఆదేశాలు తప్పనిసరి చేస్తు అమలును సాధిస్తాం .

(6)ప్రైవేట్ - కార్పొరేట్ విద్యా సంస్థల్లో న్యాయవాదుల బిడ్డలకు తప్పనిసరిగా 50% ఫీజు రాయితీ అమలు జరిగే విధంగా ప్రభుత్వం నుండి అమలును సాధిస్తాం.

(7) న్యాయవాదులకు ఋణ మంజూరు ఇవ్వం అనే నిబంధనను రద్దు చేయించి న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని కాపాడుతాం .

(8) న్యాయవాదులపై అక్రమ కేసులు భనాయించే యంత్రాంగం పై చట్టపరంగా గుణపాఠం చెబుతాం. భాధిత న్యాయవాదులకు రక్షణగా నిలుస్తాం .

(9) పోలీస్ స్టేషన్స్ లో అమలు చేస్తున్న యు /ఎస్ . 41 సి. ఆర్. పి. సి మంజూరును న్యాయవాది సమక్షంలో మాత్రమే అమలు చేసే విధంగా ప్రభుత్వం నుండి అనుమతిని సాధిస్తాం. తద్వారా స్థానిక న్యాయవాదుల ఉపాధి మార్గాలకు బాసటగా నిలుస్తాం.

(10) ఆంధ్రప్రదేశ్ లో గల అన్ని జిల్లా కోర్టుల సముదాయాలలో అదునాతన లైబ్రరీ సౌకర్య అమలును సాధిస్తాం.

(11) న్యాయవాదుల సౌలభ్యం కొరకు పూర్తి స్థాయి సౌకర్యవంతమైన బార్ అసోసియేషన్ నిర్మాణ అవసరాలకు ప్రత్యేక నిధులు సాధిస్తాం. తోడ్పాటుకు అండగా నిలుస్తాం . 2006 అడ్వకేట్ వెల్ఫేర్ చట్టం సెక్షన్ 15 సవరణ జరిపించి వయస్సు రహితంగా న్యాయవాదులు అందరు వెల్ఫేర్ ఫండ్ పొందేందుకు కృషి చేస్తాం . డెత్ బెనిఫిట్ రాయితీని నేరుగా న్యాయవాది కుటుంబ సభ్యులకు అందచేసే విధంగా మెరుగైన విధానాలను అమలు చేస్తాం . ప్రస్తుతం అమల్లో ఉన్నటువంటి ఏ. డబ్ల్యూ. ఎఫ్. యక్ట్ 2(%ట%) ఆఫ్ బి. సి. ఐ. యక్ట్ విధానాన్ని రద్దు చేయించుటకు కృషి చేసి న్యాయవాద కుటుంబాలకు , న్యాయవాదులకు రక్షణగా నిలుస్తాం . "ఆలా" తోనే న్యాయవాదులకు భద్రత , సంక్షేమం అని యావత్ న్యాయవాదులు బావించి న్యాయవాదులు అందరు విప్లవాత్మకమైన చైతన్యంతో ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ప్రోత్సహించిన ఎమ్. వి. రాజారామ్ గారి ప్యానల్ ను తమ తమ మొదటి ఓటు ప్రాదాన్యాతతో గెలిపించి మార్పుకు, ప్రక్షాళణకు కృషి చేయాలని యావత్ న్యాయవాదులను " ఆలా " అధ్యక్షులు ఎమ్. వి రాజారామ్ , ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ లు సంయుక్తం కోరుతున్నారు . ముందుగా " ఆలా " గౌరవ అధ్యక్షులు కీర్తి. శే. ఎస్. ఆర్. సంకు గారి చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలను సమర్పించి గౌరవ అంజలి ఘటించారు . అనంతరం న్యాయవాదుల భద్రత చట్టం కోసం శ్రీ సంకు గారు చేసిన కృషిని న్యాయవాదులు కొనియాడారు. సంకు గారు లేని లోటును తలచుకుని ఆలా సభ్యులు కన్నీటి పర్యాంతం చెందారు .. "ఆలా" తరుపున త్వరలో జరగబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటి చేయదలచుకున్న అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తాం అని తెలిపారు . ఈ విలేకరుల సమావేశంలో సర్వశ్రీ న్యాయవాదులు వి. ఎన్. ఎస్. ఎల్ సుధాకర్ , ఎమ్. వి మాధురిమ, జె. సత్యనారాయణ , టి. రాధమ్మ , దూడల త్రినాద్, పొన్నా రాజు , సాదిక్ హుస్సేన్ , పి. రేవతి, బి. నాగమణి, ఎన్. సతీష్ కుమార్, సి. రాఘవ , కె. యెమున , గోపాల్ కృష్ణ , ఎమ్. ఆది , బి. గోపిరెడ్డి, బాను ప్రకాష్, బి. సతీష్, రేవంత్ , తీర్థంకర, బాజీ , మాకిరెడ్డి మనోజ్, ఆళ్ళ శ్రీహరి, కె. రామకృష్ణ రెడ్డి, ఏ. విజయ్ కృష్ణ , బి. నవీన్ కృష్ణ సాయి, బాను ప్రసాద్, కె. అజిత్, సింధు, కందికట్టు నరసింహారావు తదితరులు పాల్గొని యున్నారు

## నర్సీపట్నంలో 'సే నో టు డ్రగ్స్' కార్యక్రమం: రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నా ఉపేక్షించొద్దు, డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపాలి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్





**నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ?పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర'లో భాగంగా నర్సీపట్నంలో నిర్వహించిన 'సే నో టు డ్రగ్స్' (మత్తు పదార్థాలకు నో చెప్పండి) అవగాహన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ?ఉత్తరాంధ్ర జిల్లాల్లో డ్రగ్స్ వాడకంపై అవగాహన కల్పించేందుకు సుమారు 25 సైకిళ్లతో పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న ఈ 'అభ్యుదయం సైకిల్ యాత్ర' పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రారంభమై నర్సీపట్నం చేరుకుంది. యాత్ర బృందానికి చింతకాయల విజయ్ సాదరంగా స్వాగతం పలికి, అభినందించారు. అనంతరం వారికి అల్పాహారం అందించిన విజయ్, అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, సమాజానికి అత్యంత హానికరంగా మారిన డ్రగ్స్ను, ముఖ్యంగా గంజాయిని పూర్తిగా రూపుమాపాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. యువత గంజాయికి బానిసై, మత్తులో కుటుంబ సభ్యులను కూడా గుర్తించలేనంతగా ప్రవర్తించడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ?రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే ప్రచారాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో యువత తప్పుడు మార్గాన్ని ఎంచుకొని, క్రిమినల్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే నేరస్థులకు కొంతమంది రాజకీయ నాయకులు ఆశ్రయం ఇస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎవరు మా పేరు చెప్పి వచ్చినా క్షమించొద్దు, నేరుగా జైల్లో పెట్టండి" అని పోలీసులకు స్పష్టం చేశారు. ఈ విషయంలో పోలీసులకు తమ పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ?మత్తు పదార్థాల నుంచి యువతను మళ్లించడానికి ఒక ప్రణాళిక అవసరమని సూచించిన విజయ్, నిరుద్యోగ యువతను పోలీస్ ఉద్యోగాల వైపు ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ?యువతకు ఉచితంగా ఎస్సై/కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని విజయ్ ప్రకటించారు. ఫిజికల్ టెస్ట్లకు గ్రౌండ్, బుక్స్, మాక్ ఎగ్జామ్స్తో సహా అన్ని ఏర్పాట్లు చేస్తానని, దీనికి పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున శిక్షణ ఇచ్చేందుకు నిబద్ధత కలిగిన సిబ్బందిని కేటాయించాలని కోరారు. ?చివరగా, విద్యార్థులు పోలీసులకు భయపడకుండా, 'పోలీస్ ఫ్రెండ్లీ' వాతావరణాన్ని ఉపయోగించుకొని డ్రగ్స్ గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. 100కు కాల్ చేసి లేదా నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న వీర సూరి చంద్ర డిఎస్పి శ్రీనివాస్, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ కమిషనర్ జై సురేంద్ర, సీఐ గోవిందరావు, రూరల్ సీఐ రేవతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, టిడిపి పట్టణ జనరల్ సెక్రెటరీ లాలం మురళీకృష్ణ, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, టిడిపి పార్టీ నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ లో ఉన్న ఉన్న వలస నాన్ ట్రైబ్స్ పై అధికారులకు అంత ప్రేమ ఎందుకు

ఇప్పటివరకు పోలవరం ప్యాకేజీ పొందిన మరియు పొందడానికి సిద్ధంగా ఉన్న నాన్ ట్రైబల్ జాబితా ఇవ్వండి.

సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన వి.ఆర్ పురం తాసిల్దార్ పై చర్యలు తీసుకోండి





**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి. నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు లో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం ఇవ్వని వి ఆర్ పురం మండల తాసిల్దార్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, మరియు ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కింద ప్యాకేజీ పొందిన మరియు పొందడానికి సిద్ధంగా ఉన్న నాన్ ట్రైబల్స్ జాబితా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం కోరుతూ ఏపీవో వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ చింతూరు డివిజన్ పరిధిలో గల చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాలు పూర్తిగా 5వ షెడ్యూల్ ప్రాంత భూభాగంలో కలవని, ఈ ప్రాంతాల్లో 1/59-1/70 చట్టాలు అమలులో ఉన్నప్పటికీ 1970 తర్వాత చింతూరు ఏజెన్సీ పరిధిలోకి అక్రమంగా వలసలు వచ్చిన నాన్ ట్రైబల్స్ తప్పుడు మార్గంలో ప్రభుత్వాన్ని మోసం చేసి స్థానిక అధికారులతోటి కుమ్మక్కై కోట్ల రూపాయల ప్రజాధనాన్ని పోలవరం ప్యాకేజీ రూపంలో దండుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అధికారులు కూడా కమిషన్లకు కక్కుర్తి పడి అర్హత లేని నాన్ ట్రైబల్స్ కి కూడా పోలవరం ప్యాకేజీ వచ్చే విధంగా తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి ప్రభుత్వ ధనాన్ని నాన్ ట్రైబల్స్ కి దోచిపెట్టి అధికారులు కూడా కొంత దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. పోలవరం ప్యాకేజీ పొందబోతున్న తర్వాత లిస్టులో ఉన్న నాన్ ట్రైబల్స్ జాబితాను పక్కన పెట్టాలని వారికి ఎటువంటి ప్యాకేజీ జారీ చేయవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూభాదలాయింపులు ఎల్ టి ఆర్ చట్టం ప్రకారం నిషేధించబడినప్పటికీ ప్రభుత్వ భూములు మరియు ఆదివాసి భూములను కబ్జా చేసి వాటిపై చాలామంది పోలవరం ప్యాకేజీ పొంది ఉన్నారని మీరందరిపై సి బి సి ఐ డి విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టాన్ని కచ్చితంగా పాటించకుండా అక్రమ కట్టడాల జాబితా వివరాలు అడిగితే సంబంధంలేని ఎండార్స్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకున్న విఆర్ పురం తాసిల్దార్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని, అడిగిన సమాచారాన్ని త్వరగా ఇప్పించాలని ఐటీడీఏలో ఆపిల్ చేయడం జరిగింది. అక్రమ కట్టడాలు జాబితా బయటకి ఇస్తే పోలవరం ప్యాకేజీ రంగు ఎక్కడ బయటపడుతుందో అని కూనవరం మరియు విఆర్ పురం తాసిల్దార్లు ఉద్దేశపూర్వకంగానే జాబితా ఇవ్వలేదని అయితే ఇదివరకే కూనవరం తాసిల్దారిపై ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చింతూరు, ఎటపాక మండలాలు కూడా ముంపు మండలాల పరిధిలో ఉన్నాయని అయినప్పటికీ ఈ రెండు మండలాల తాసిల్దారులు ఎటువంటి సాకులు చూపించకుండా అడిగిన సమాచారాన్ని అందించారని, ఈ రెండు మండలాల్లో లేని అడ్డంకి విఆర్ పురం, కూనవరం మండలాల్లో వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. అక్రమ కట్టడ దారులను మరియు ప్రభుత్వాన్ని మోసం చేసి కోట్ల రూపాయల పోలవరం ప్యాకేజీ దండుకున్న నాన్ ట్రైబల్స్ కాపాడుకోవడానికి కమిషన్లు పొందిన అధికారులు తమను తమను కాపాడుకోవడం కోసమే అడిగిన సమాచారాన్ని ఇవ్వడం లేదని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ఐటిడిఏ,సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూడా న్యాయం జరగకపోతే డైరెక్ట్ గా ఆర్టీఐ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు అనే సందర్భంగా ఆదివాసీ నాయకులు కుంజ శ్రీను తెలియజేశారు.

అఖండ భూమి

ఆదివారం 16-11-2025

# క్రిష్ణనిపాలెం కోరికొండ ఆలయాల్లో అన్నసమారాధనకు కంబాల శ్రీనివాసరావు

## భారీ విరాళాలు భక్తి, సేవ స్ఫూర్తిగా రెండు కార్యక్రమాల్లో పాల్గొనిక





**గోకవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిధిలో శనివారం రెండు ఆలయాల్లో నిర్వహించిన భక్తి సేవా కార్యక్రమాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ ప్రముఖులు కంబాల శ్రీనివాసరావు హాజరై భక్తులకు ధైర్యం, ధర్మసేవకు దిశానిర్దేశం చేశారు.

**కృష్ణనిపాలెం శివాలయంలో అన్నసమారాధన**

కృష్ణపాలెం గ్రామంలోని శ్రీ పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో కంబాల పాల్గొని, భక్తజనులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి చేయూతగా ?20,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర అపారమ్మోంది. పేదల సేవే పరమోన్నతమైన సేవ" అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు, భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, తాటికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కోరికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం**



కోరికొండ గ్రామం శ్రీరంగపట్నం రహదారిలో ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, అన్నసమారాధనలకు కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ మహోత్సవానికి ఆయన ?2,00,000 (రెండు లక్షలు) విరాళం ప్రకటించి, స్వామి కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి కండువాలు కప్పి సత్కరించారు. మహిళలకు జాకెట్లు ముక్కలు అందజేశారు. అన్నసమారాధనలో పాల్గొని, భక్తులకు స్వయంగా తీర్థప్రసాదం, అన్నం వడ్డించారు. గ్రామస్తులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

## ఘనంగా ఆదివాసీ హక్కుల సంకల్ప దినంగా మారిన కార్యక్రమం

ఆదివాసీ వీరయోధుడికి ప్రభుత్వ అధికారులు, ప్రజలు కలిసి ఘన నివాళి ు పోరాట స్ఫూర్తిని నేటితరానికి పరిచయం చేసిన వ్యాఖ్యాతలు




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పోతవరం గ్రామంలోని పాత రైతు భరోసా కేంద్రంలో మహానుభావుడు, ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని జనజాతీయ గౌరవ దివస్‌గా అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్థానిక ఆదివాసీ ప్రజలు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శరభవరం దేవారం ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్సీపీ యువజన విభాగ కన్వీనర్ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ "బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 'ఆదివాసీ అస్తిత్వం ఆత్మగౌరవం ప్రకృతి హక్కుల' కోసం పోరాడిన మహా వీరుడు భగవాన్ బిర్సా ముండా ఆదివాసీ యువతకు శాశ్వత ఆదర్శం. భూమి, నీరు, అడవుల పరిరక్షణ కోసం వేలాది మందిని చైతన్యం చేసి వీరమరణం పొందిన ఆయన త్యాగం చరిత్రలో చిరస్మరణీయం" అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మణికంఠ మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్య పోరాటానికి తొలి బీజం వేసినవారు ఆదివాసులే. బిర్సా ముండా లాంటి మహామహుల జయంతి అధికారికంగా జరపడం ద్వారా వారి గౌరవం, పోరాట విలువలు ప్రపంచానికి తెలియజేసినట్టవుతుంది. చదువు మాత్రమే వ్యక్తిని ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది. చదువు సమాజాన్ని మార్చగలిగే శక్తి" అని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి ఆదివాసీ పిల్ల చదువు వైపు అడుగులు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ "ఆదివాసీ వీరుల పోరాటంతో వచ్చిన 1917, 1/59, 1/70, అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం, పోలవరం పరిహార చట్టం వంటి కీలక నిబంధనలు కఠినంగా అమలవ్వాలి. ఐదో షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ రాజ్యాంగ నిబంధనలు పూర్తిగా అమలైతేనే ఆదివాసీలకు నిజమైన న్యాయం లభిస్తుంది. అందుకే ఆదివాసీలకు ప్రత్యేక దేశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. కార్యక్రమంలో అనేకమంది నాయకులు ప్రసంగిస్తూ బిర్సా ముండా జీవితం, పోరాట తత్వం, ఆయన చూపిన మార్గం గురించి మాట్లాడారు. ఆయన త్యాగాలకు తలవంచి నివాళులు అర్పించారు. ఈ వేడుకలో భారత్ ఆదివాసి పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్, కారం రంగారావు, కలుం వెంకన్న దొర, చవలం పోచమ్మ (వార్డు సభ్యురాలు), కొమరం పెద్దదొర, కారం సత్యనారాయణ దొర, మాజీ సొసైటీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర, కలుం వెంకన్న దొర, కుంజం అబ్బులు దొర, గ్రామ యువజన సంఘ సభ్యులు కుంజం రామకృష్ణ దొర, కొమరం గణేష్ దొర, కుంజం రామన్న దొర, అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ కారం లక్ష్మి, డ్వాక్రా గ్రూప్ మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలుకు

## కన్నాల సర్వే నంబర్ 60,లో భూమి కేటాయించి ఇందులోనే నిర్మించాలి




**బెల్లంపల్లి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు శాంతి ఖని,65,డీప్ 85,డిప్,మధ్యలో 25 ఎకరాల స్థలం కేటాయించినట్టుగా పుకార్లు షికార చేస్తున్నాయి.దీన్ని ఆసరా తీసుకొని భూకబ్జాదారులు కూడా పెట్రేగిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారు.ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షులు టీ. మనిరాంసింగ్ మాట్లాడుతూ..బెల్లంపల్లిలో ఎక్కడ ప్రభుత్వ భూములు లేనట్టు,సింగరేణి లీజు భూములు ప్రభుత్వానికి అప్పజెప్పనట్టు,శాంతి ఖని గని అవసరాలు,భవిష్యత్తు విస్తరణ కోసం ప్రభుత్వానికి అప్పగించని సింగరేణి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు కు స్థలం కేటాయించడం విడ్డూరం. భవిష్యత్తులో సింగరేణి శాంతి గనిని ఓపెన్ కాస్ట్ గా లేదా లాంగ్ వాల్ ప్రోజెక్టు మైన్ గా మార్చే ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా అటువంటి స్థలంలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి పూనుకోవటం దురదృష్టకరం.ఇప్పటికే మున్సిపాలిటీ, రెవెన్యూ విభాగాల వైఫల్యం వలన,చిరు వ్యాపారస్తులు,చేపల మార్కెట్ కోసం సింగరేణి ఫంక్షన్ హాల్ అనుకొని ప్రజా ధనంతో కట్టిన షెడ్లను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేసిన సంఘటన బెల్లంపల్లి ప్రజల కండ్ల ముందు కదలాడుతూనే ఉన్నది.అయినప్పటికీ భవిష్యత్తులో సింగరేణి విస్తరించాలనుకొనే పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థలం కేటాయించడం అనాలోచితమైనది, నష్టకరమైనది.కన్నాల శివారూ సర్వే నంబర్ 60లో, దాదాపు 50 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది.ఇప్పటికే ఈ స్థలంలో కబ్జా చేసి దర్జాగా అమ్ముకోవడమే కాకుండా కంచ నిర్మించుకొని సిమెంటు పోళ్ళు వేసి దర్జాగా అనుభవిస్తున్నారు.దీనిపై రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ సహా అందరికీ ఫిర్యాదు చేసిన చెవిటి వాని ముందు శంఖం ఊది నట్టుగా, వ్యవహరిస్తున్నారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి కబ్జాలు పైరవీలు చేసి పబ్బం గడుపుకునే ఒక సెక్షన్ ఈ అక్రమాలకు పాల్పడుతున్నదనేది ఈరోజు బహిరంగ చర్చ,ఇటువంటి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉంది.అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు కన్నాల శివ సర్వేనెంబర్ 60,భూమి కేటాయించి అక్కడే నిర్మించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని,స్థానిక ఎమ్మెల్యే ను డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో టీ.మనీ రామ్ సింగ్,టీడీపీ పట్టణ అధ్యక్షులు,సి.పి.ఐ .(ఎం.ల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు. ఎండి చాంద్ పాషా,ఏ. మహేందర్, ఎస్ జీ కే ఎస్, కన్వీనర్, ఏ. శ్రీనివాస్, రిటైర్డ్ ఎంప్లాయ్, లక్ష్మణ్, బీ. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

# సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయండి : సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వారి వెంకటేశ్వర్లు...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నవంబర్ 15 నుండి 21 వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే సిపిఐ ప్రచార జాతను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్వార్ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం గట్టుప్పల మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని అందుకు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. దేశ స్వాతంత్ర అనంతరం తెలంగాణలో నిజాం నిరంకుశ పాలన అంతం అందించడంలో సిపిఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిందని గుర్తు చేశారు. దేశంలో ప్రజల హక్కుల కోసం ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ దని కొనియాడారు. పాలకులు ప్రజా సమస్యలను పరిష్కరించ చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి మాత విచ్ఛిన్నకర రాజకీయాలను చేస్తుందని అన్నారు .డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని కోరారు. ఇటీవల జిల్లాలో కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు నష్టపోయిన వరి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ప్రతి రైతు ఎకరాకి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్ కార్యవర్గ సభ్యులు రాపోలు నా సత్తయ్య ధనంజయ లక్ష్మయ్య కారింగు శ్రీను ముత్యం ధర్మయ్య యాదయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు...

# అఖిలభారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సర్వసభ్య సమావేశం...!!!



**సూర్యాపేట జిల్లా... నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో అఖిలభారత్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏబీఎమ్ బీడబ్ల్యూఏ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ పెరిక అంజయ్య హాజరయ్యారు ఈ కార్యక్రమం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కీసర అరవింద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఈ వారంలో జరగబోయే రాష్ట్ర సర్వసభ్య సమావేశానికి అన్ని జిల్లాల నుండి అందరూ హాజరుకావాలని వారిని ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బిక్షం రామ్ గౌడ్ కౌసల్య వంగూరి నరసింహ సత్తయ్య విజయ్ గారు లింగయ్య లక్ష్మి రమేష్ ఉమా. తదితరులు పాల్గొన్నారు...

# గిరిశిఖర గ్రామంలో ఘనంగా బిర్సాముండా జయంతి.

జల్,జంగిల్,జమీన్' నినాదంతో ఆదివాసీలను ఐక్యం చేసిన బిర్సా ముండా

-రమ్య,పంచాయతీ సెక్రటరీ




**అనంతగిరి, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం పరిధిలో గల జీనబాడు పంచాయతీకి చెందిన అత్యంత మారుమూల గిరిశిఖర పివిటిజి గ్రామంమైన దయార్తిలో శనివారం సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని తెలుగుదేశం పార్టీ జీనబాడు పంచాయతీ అధ్యక్షులు జి.సురేష్, పంచాయతీ ప్రధాన కార్యదర్శి కె.చంటి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రెటరీ రమ్య మాట్లాడుతూ. భారత ఆదివాసీ చరిత్రలో బిర్సా ముండా పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1875 నవంబర్15న జార?ండ్ రాష్టంలోని చోటానాగపూర్ ప్రాంతంలోని ఉలిహాటో గ్రామంలో జన్మించిన బిర్సా ముండా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గొప్ప తిరుగుబాటును నడిపారన్నారు. బ్రిటిష్ కాలంలో చట్టాలు, జమీందారులు,సాహుకారుల చేతుల్లోకి గిరిజన భూములు చేరడం వల్ల ఆదివాసీలు సంప్రదాయ భూ హక్కులు కోల్పోయారన్నారు, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా'జల్,జంగిల్, జమీన్'(నీరు,అడవి, భూమి) నినాదంతో బిర్సా ముండా ఆదివాసీలను ఐక్యం చేశాడన్నారు,కేవలం పాతికేళ్ల వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, దయార్తి ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా డస్ట్ బిన్నులో వేసే విధంగా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలి




**త్రిపురాంతకం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో ఎంపీడీవో జి రాజకుమార్ అధ్యక్షతన మండల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రాము లో త్రిపురాంతకం మండల ఎంపీడీవో జి. రాజకుమార్ మాట్లాడుతూ త్రిపురాంతకం మండలం లో అన్ని గ్రామాలలో క్లాప్ మిత్రలు (గ్రీన్ అంబాసిడర్ )లు ప్రతి 250 కుటుంబాలకు ఒకరు చొప్పున వున్నారు వీరు రిక్షాలలో తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకరం చెత్తలు తీసుకెళ్లాటానికి ఎరి కలర్, రెడ్. బ్లూ కలర్. డస్ట్ బిన్ లను తీసుకొస్తారు ప్రజా ఇంట్లో వున్నా చెత్తను వేరు వేరు గా ప్రజలు వేసేటట్లుగా మీరు అవగాహనా కల్పించాలి, వాటిని ఎస్ డబ్ల్యూ పి.సి షెడ్ కి తీసుకెళ్లి అక్కడ వాటిని వేరు చేసి వర్మీ కంపోస్ట్ ని నడప తొట్టిలలో తయారు చేయటం జరుగుతుంది, ఈ విధంగా చేసి సమాజం ను పచ్చధనం -పరిశు భ్రం గా ఉండేట్లుగా అందరు పూర్తి గా సహకరించాలని వెలుగు సిబ్బంది వివో ఏ లకు మరియు ఎస్ జి హెచ్.మెంబెర్స్ కి త్రిపురాంతకం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి %+%. రాజకుమార్ ట్రైనింగ్ ఇవ్వటం జరిగింది, ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో ఎం. మురళి మండల కేంద్రం సిబ్బంది ఏవో. పి. సాంబశివరావు సీనియర్ అసిస్టెంట్ ఖాదరు ,జూనియర్ అసిస్టెంట్ దయాకర్ మండల్ వెలుగు ఏపి.ఎం ఎడ్వర్డ్ సీసీ ఆంజనేయులు పాల్గొనటం జరిగింది.

# రవీంద్ర భారతి వేదికపై దత్తాయపల్లి విద్యార్థులు



**తుర్కపల్లి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలుగు సాహిత్య కళా పీఠం 15వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎరుకల అజయ్ కుమార్, మధుమిత, కృపాసన్, శ్రీవల్లి రిషిత, 8వ తరగతి చదువుతున్న భరత్, వంశీ చరణ్, రాజేష్ లు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. బాల కవులుగా,, మేధావులతో కలిసి వేదికపై కూర్చొని కవిత గానం చేశారు. తెలంగాణ భాష సాంస్కృతిక సంచాలకు ఏనుగు నరసింహారెడ్డి, అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్ వెంకట్ నారాయణ, తెలుగు సాహిత్య కళాపితం అధ్యక్షులు ఈటల సమ్మన్న, కార్యదర్శి పట్టాల అశోక్ లు విద్యార్థులను అభినందించి, శాలువాలు కప్పి మెమొంటోళ్లను అందజేశారు. ప్రముఖ బిల్డర్ కురుమిళ్ళ నరసింహ గౌడ్ విద్యార్థులకు నాగర్ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ స్వరూప రాణి, విద్యా కమిటీ చైర్మన్ సంధ్య లు విద్యార్థులను అభినందించి, పాఠశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు....

# గద్వాల పోరు బిడ్డ సరిత... మా అభ్యర్థిని గెలిపించుకున్నాం

రాబోయే ఎన్నికలలో మరింత సత్తా చూపెడతాం...



**హైదరాబాద్/ గద్వాల నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వివిధ కాలనీలలో ప్రచారం చేసి గెలిపించామని గద్వాల మాజీ జెడ్పిటిసి సరిత పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ స్థాయి నుండి కార్పొరేటర్ సర్పంచ్ స్థాయి నుండి కార్పొరేటర్ ఎమ్మెల్యేల.ఎమ్మెల్యేల వరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపిస్తామని సరిత స్పష్టం చేశారు. ఆకలి కేకల జిల్లా నుండి ప్రచారం నిర్వహించి భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ నువ్వు గెలిపించామని భీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని అలాంటి దాన్ని అభివృద్ధి చేయడానికి నవీన్ యాదవ్ ముందుకు వచ్చాడని దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేశాడని తెలిపారు. ఆయనతోపాటు మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఆయనతోపాటు మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్యేలు. మంత్రులు అహర్నిశలు కృషి చేశారన్నారు. గద్వాల పోరు బిడ్డ అయిన సరిత మా సత్తా ఏంటో చూపించామని భీమా వ్యక్తం చేశారు.

# టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం.

వర్కింగ్ జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి..

పట్టణ ఆత్మీయ జర్నలిస్టుల సమావేశంలో నాయకులు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) టీయూడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు వేణుగోపాల చారి, జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ లు అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో యూనియన్ పట్టణ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. జర్నలిస్టుల సమస్యలు, న్యాయమైన డిమాండ్లు, హక్కుల సాధన కోసం వర్కింగ్ జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు పట్టాలు అందజేసి, ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం మార్పు, అభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టులను అన్నివిధాల ఆదుకోవాలన్నారు. అనంతరం రాజేశ్, శివ, అబిద్, అర్షద్ ,సురేష్ , శ్రీకాంత్, శ్రీనివాస్ లతో పట్టణ కమిటీని ప్రకటించారు. స్థానిక జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ప్రశాంత్, గంగాధర్, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, ప్రభాకర్ , సురేష్, రెహమాన్, అన్వర్, మాజిద్, ఆశయ్య, రజాక్, హరీశ్ , రమేష్ , రంజిత్, శశి, రమణ, ప్రభు , రాము, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన : కాంగ్రెస్ శ్రేణులు...!!!



**చండూరు మండలం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు చండూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రమాకాంత్ శర్మ తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి, వారికి ఘనంగా సత్కారం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, సమాచార హక్కు చైతన్య వేదిక మునుగోడు డివిజన్ అధ్యక్షులు, కె.ఆర్.జి.ఆర్ ఆర్మీ ఫౌండేషన్ చైర్మన్ లింగోజు కిరణ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు...

# అయ్యప్ప స్వామికి ఉత్తర నక్షత్ర పడిపూజ చేసిన అయ్యప్ప సేవాసమితి సభ్యులు....



**యాదగిరిగుట్ట నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** కలియుగ దైవంగా శబరిమల లో కొలువై ఉన్న మణికంఠ స్వామి జన్మ నక్షత్రం అయినా ఉత్తర నక్షత్రం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 30 రోజున అయ్యప్ప దీక్ష 41 దినాలు భక్తిశ్రద్ధలతో కలిగి చెడు ప్రభావాలనుండి రక్షించుకోవడానికి మానవులు అయ్యప్ప మాల వేసుకుని శబరిమల యాత్ర చేస్తారని సభ్యులు తెలిపారు. యావలికట్ట స్వామిని దర్శనం చేసుకుంటే సకల పాపాలు తొలగి, అయ్యప్ప దీక్ష నియమంలో ఉన్నదని చెప్పారు. గ్రామానికి చెందిన యువత ప్రతి సంవత్సరం శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దీక్ష చేపట్టి, మండలం పూర్తయిన అనంతరం స్వామివారిని దర్శించుకుంటారని అన్నారు. నవంబర్ 30న దీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రంగ కృష్ణమూర్తి, ఎర్ర ఐలయ్య, అయ్యప్ప సేవా సమితి సభ్యులు బావండ్ల మధు, కర్రె చంద్రశేఖర్, భావనల జయంత్, కర్రె మల్లేష్, గణేష్, బరిగే రాజు, శిఖ రమేష్, ఇండ్ల ప్రసాద్, కర్రె అనిల్, కర్రెచిన్నోళ్ల మల్లేష్, గణేష్, కర్రె మధు పాండు, శిఖ నవీన్, కోమ రాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

ఆదివారం 16-11-2025

## సెలవులపై వెళ్లిన మాస్టర్ కథనానికి స్పందించిన అధికారులు

-పాఠశాలను సందర్శించిన పెద్దబిడ్డ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం.



**అనంతగిరి, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సెలవు పై వెళ్ళిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (టిడబ్ల్యూ) చీడివలస గ్రామ ఉపాధ్యాయుడు రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు భాష వాలంటీర్ దిక్కు జన వాహిణి పత్రికలో వచ్చిన వార్తను పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు డి.కోకేశ్వరరావు స్పంచారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(టి డబ్ల్యూ) చీడివలస పాఠశాలను శనివారం సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి చర్చించడం జరిగిందన్నారు,అలాగే పాఠశాల రికార్డు ప్రతులను పరిశీలించగా రెండు సంవత్సరాలుగా కూడా డిప్యూటేషన్ తో రెండు దఫాలుగా ఆ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేయడం చేసినట్టు రికార్డులో ఉందన్నారు, రెండు సంవత్సరాల వరకు ఉపాధ్యాయులు లేరని వచ్చిన వార్తను పెద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎంక్వయిరీ చేయగా ఈ వార్త అవాస్తవని తేలిందని తెలిపారు, కాబట్టి పూర్తిస్థాయిలో వివరణ లేకుండా వివిధ సంఘాల నాయకులు ఈ విధంగా విద్యా వ్యవస్థను, విద్యా శాఖను తప్పు పట్టే విధంగా వార్తలు ఇవ్వడం తగదని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అనంతగిరిలో ఎగ్జామినేషన్ అధికారి పర్యటన.

-శివలింగపురం,కొత్తూరు పరీక్ష కేంద్రాలు తనిఖీ.

-పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలి

-జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ అధికారి,శశి కుమార్,







**అనంతగిరి, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా,అనంతగిరి మండలంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల శివలింగపురం,కొత్తూరు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలను శనివారం అల్లూరి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ అధికారి శశి కుమార్, అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి-2,బిబి నాగేశ్వరరావులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ శశి కుమార్ మాట్లాడుతూ...గిరిజన విద్యాభివృద్ధికి అంకిత భావం,కృత నిశ్చయముతో సర్వతో ముఖాభివృద్ధి సాధించే విధంగా విద్యను అందించలని సూచించారు, అలాగే ఆయా పరీక్ష కేంద్రాలలో పారదర్శకంగా పరీక్షల నిర్వహణ కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగపురం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జి. కొండబాబు,కేజీబీవీ,ఎస్ఓ సుశీల,ఎమ్మార్సీ సిబ్బంది సూరల అచ్చిబాబు,రెండు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎముకల గాయాలకు నాటు వైద్యం ప్రమాదకరం

ఎముకలు,కీళ్ల వైద్య నిపుణురాలు డాక్టర్ షేక్ ముబీనా



**పుల్లల చెరువు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణానికి చెందిన 3 సంవత్సరాల బాలుడు ప్రవీణ్ కుమార్ నాయక్ ఇటీవల ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు కిందపడటంతో చెయ్యి విరిగింది. బాలుడు తండ్రి కొండా నాయక్ శనివారం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వెళ్లగా అక్కడ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణురాలు డాక్టర్ షేక్ ముబీనా బాలుడి చేతిని పరీక్షించి అవసరమైన ఎక్స్రేలు తీసి ఎముకలో చీలికలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే పీఓపీ (ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్) కట్టు కట్టి తగిన మం దులు అందజేశారు. విశ్రాంతి తీసుకోవడంతో పాటు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ ముబీనా మాట్లాడుతూ ఈ బాలుడు మాత్రమే కాకుండా అన్ని వయస్సుల వారూ ఎప్పుడైనా ప్రమాదవశాత్తూ కిందపడే అవకాశముందని, అటువంటి పరిస్థితుల్లో ఎముకలకు గాయమైతే లేదా కీళ్ల దెబ్బలు తగిలితే నాటు వైద్యం వైపు మొగ్గుచూపకూడదన్నారు. చాలా సందర్భాల్లో అలాంటి వైద్యం వల్ల శాశ్వత నష్టం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎముకల వైద్యానికి సంబంధించిన అన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎక్స్రేలు, పీఓపీ కట్టే సదుపాయం, అవసరమైన మందులు అన్నీ ఉచితంగా ప్రభుత్వం తరపున అందించబడతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యం విషయంలో జాప్యం చేయడం ప్రమాదకరమని చెప్పారు. అవసరమైతే ఫిజియోథెరపీ వంటి చికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎముకల సమస్యలు ప్రారంభదశలోనే గుర్తించి సరైన వైద్యం తీసుకోవడం వల్ల చాలా సమస్యలు నివారించవచ్చని తెలిపారు.

## పిల్లలమర్రిలో భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చన





**సూర్యాపేట , నవంబర్ 15,(అఖండ బూమి న్యూస్):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో నెలకొని ఉన్న చారిత్రాత్మక శివాలయాలైన ఎరకేశ్వర స్వామి, నామేశ్వర స్వామి దేవాలయాల్లో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పంచామృతలతో స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసిన తర్వాత వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీరిక ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శివ అయ్యప్ప ఆంజనేయ స్వామి దీక్ష స్వాములు భజనలు చేశారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....













**హైదరాబాద్ నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రాగన్నగూడ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ పాల్గొని నిర్వహకులను అభినందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని శేరిగూడ గ్రామానికి చెందిన గోగిరెడ్డి పద్మ ముత్యం రెడ్డిల కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి వివాహం దిక్షితతో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు మండలంలోని నల్లకుంటబోళ్ళు గ్రామానికి చెందిన పొన్నెబోయిన వసంత సత్యనారాయణల కుమార్తె స్వాతి రాణి వివాహం రమేష్ ముదిరాజ్ తో జరిగింది ఈ వివాహ వేడుకలకు హాజరై ఆయన నవ వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కామన్వెల్త్, యుఎన్ఓ సమావేశాల్లో పాల్గొనడం అరుదైన గౌరవం

-అణుశక్తిని ప్రజాహితానికి వినియోగించడంగురించి యుఎన్ఓ జనరల్ అసెంబ్లీలో వివరించా

-సుపరిపాలనకు బిహార్ ఫలితాలు స్పష్టమైన సంకేతం

-రైల్వే స్టేషన్ అభివృద్ధి మూడు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు

-కొవ్వూరులో రెండు రైళ్లకు, అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ కి హాల్ట్ సాధించాం

-శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయానికి సెంటర్ లైబ్రరీ నుంచి రూ. 85లక్షలు మంజూరు

-పొగాకు రైతులు అధికంగా పండించిన పంట గురించి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లా

-మోరంపూడి ఫ్లై ఓవర్ దగ్గర లైట్లకు టెండర్లు, సర్వీసు రోడ్లకు త్వరలో మోక్షం

-మొంథా తుపాన్ లో వరి, మినుము పంటలు నష్టంపై కేంద్ర వ్యవసాయ మంత్రితో మాట్లాడాను

-రంగు మారిన ధాన్యం కొనుగోలు విషయంలో వెసులుబాటు కల్పించాలని సీఎంని కోరాం

-నా పరిధిలో నేను రాజమండ్రి అభివృద్ధికి కృషి చేస్తున్నా

-పుష్కరాల పనుల గురించి శాఖల వారీగా సమీక్ష చేయాలనీ సూచించాం

-విలేకరుల సమావేశంలో ఎంపీ పురందేశ్వరి వెల్లడి





**రాజమహేంద్రవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కామన్వెల్త్ సమావేశాలు, ఐక్య రాజ్య సమితి (యుఎన్ఓ) సమావేశాలలో పాల్గొనడం తనకు దక్కిన రెండు అరుదైయాన్ గౌరవాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కామన్వెల్త్ సమావేశాల్లో మహిళా సాధికారిత గురించి వివరించినట్లు ఆమె గుర్తుచేసారు. తాజాగా యుఎన్ఓ వెళ్లిన బృందానికి కూడా నాయకత్వం వహించడం, జనరల్ అసెంబ్లీలో అణుశక్తి గురించి మాట్లాడ్డం ఆనందంగా ఉందన్నారు. వినాశనానికి కాకుండా పజాహితానికి అణుశక్తిని ఎలా వినియోగించాలో వివరించినట్లు ఎంపీ పురందేశ్వరి చెప్పారు. ముఖ్యంగా కాన్సర్ వంటి చికిత్సలకు, విద్యుతు ఉత్పత్తి వంటి అభివృద్ధి కోసం ఎలా వినియోగించవచ్చో వివరించినట్లు తెలిపారు. స్థానిక క్వారీ ప్రాంతంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 1991లో డా దగ్గుబాటి వెంకటేశ్వర కూడా ఐక్య రాజ్య సమితిలో మాట్లాడ్డం, అదే వేదికపై ఇప్పుడు తానూ మాట్లాడ్డం మరో అరుదైన విషయంగా ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. తనకు ఇంతటి అవకాశం ఇచ్చిన.ప్రధాన మంత్రి మోదీ, స్పీకర్ ఓంబిర్ల, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 200స్థానాలకు పైగా గెలుచుకోవడం అద్భుత విజయమని ఆమె అన్నారు. సుపరిపాలనకు, అభివృద్ధికి, సంక్షేమానికి బీహార్ ప్రజలు స్పష్టమైన సంకేతం ఇచ్చారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా బీహార్ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో మరింత ముందుకు వెళుతుందని ప్రజలు విశ్వసించి, ఎన్డీయేకు పెద్ద పీట వేశారని ఆమె విశ్లేషించారు . ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకుని ఎన్డీయే పాలన సాగిస్తుందన్నారు. .రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాజమండ్రి రైల్వే స్టేషన్ కి 270 కోట్లు తెచ్చామని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. గోదావరి పుష్కరాలలోగా పనులు పూర్తిచేయడానికి వీలుగా ఫ్లాట్ ఫారమ్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ కి ఇరువైపులా అభివృద్ధి పనులు ఇలా 3 ఫ్యాకేజ్ లు గా విభజించి టెండర్లు పిలవాలని రైల్వే మంత్రి అశ్వినీ విష్ణవ్ తో మాట్లాడినట్లు ఆమె తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈస్ట్ రైల్వే స్టేషన్ వైపు రోడ్డు విస్తరణ పనులలో జాప్యాన్ని కూడా అధిగమిచనున్నట్లు ఆమె సూచించారు. కొవ్వూరులో రెండు రైళ్లు, ఆపడానికి అనుమతి తెచ్చామని అలాగే అనపర్తిలో జన్మభూమి ఎక్స్ ప్రెస్ ఆపాలన్న డిమాండ్ ని ఎన్నికల సమయంలో ప్రజలు తమ దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని రైల్వే మంత్రి అష్వని వైష్ణవ దగ్గరకు తీసుకెళ్లి వివరించామని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసారు. జన్మభూమి హాల్ట్ కి కూడా అనుమతి వచ్చిందన్నారు. పొగాకు రైతులు అధిక పంటపై పెనాల్టీ గతంలో రద్దుచేయించామని, అయితే ఇప్పుడు కూడా అధికం గా పంట పండించారని, ఈ విషయాన్నీ కేంద్రమంత్రి పియాష్ గోయల్ దృష్టికి తీసుకెళ్లామని, స్లాబ్ వారీగా తగ్గించే కార్యక్రమం చేయనున్నట్లు ఎంపీ పురందేశ్వరి వివరించారు. పొగాకు పంట మన ప్రాంతానికి ఎక్కువ మోతాదులో తగ్గింపు చేశారన్న విషయాన్ని కూడా పొగాకు బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, 28,29తేదీల్లో రైతులతో సమావేశం కావడానికి వస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతిష్టాత్మక శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయంలో మౌలిక వసతులకు రూ 85లక్షలు మంజూరు అయ్యాయని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. గ్రంథాలయానికి చదువుకోడానికి వచ్చే విద్యార్థులకు మౌలిక వసతులు సరిగ్గా లేవనే విషయం తన దృష్టికి రావడంతో కలకత్తా లో సెంట్రల్ లైబ్రరీకి లేఖలు రాయడం, పలుసార్లు మాట్లాడడం వలన రూ 85లక్షలు మంజూరు చేసారని ఆమె వివరించారు. మున్సిపల్ కమిషనర్, రుడా చైర్మన్ తో మాట్లాడి త్వరలోనే ప్రణాళికతో పనులు కూడా మొదలు పెట్టనున్నట్లు ఆమె సూచించారు. మోరంపూడి ఫ్లై ఓవర్ దగ్గర లైట్లు, సర్వీసు రోడ్ల గురించి కేంద్రమంత్రి గడ్కరీతో మాట్లాడడమే కాకుండా ఇటీవల ఆంధ్రప్రదేశ్ కి వచ్చినపుడు ముఖ్యమంత్రి సమక్షంలోనే మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించానని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. అక్కడ పనులు చేసిన కాంట్రాక్టర్ నాణ్యతగా చేయకపోవడంతో కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, అలాగే లైట్లు, సర్వీసు రోడ్లు వేయాలని కోరడంతో లైట్లకు టెండర్లు పిలిచారని, సర్వీసు రోడ్లకు కూడా మోక్షం లభిస్తుందని ఆమె వివరించారు. మొంథా తుపాన్ కారణంగా మన్నప్రాంతంలో వరి, మినుము పంటలు నష్టం పోయాయని, ఈ విషయం గురించి కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ తో మాట్లాడానని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. అలాగే తడిసిన రంగు మారిన ధాన్యంకి వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. అనకాపల్లి నుంచి దివాన్ చెర్వు వరకు ఎన్ హెచ్ 16 ఆరులైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నారని, ఇందులో 11కిలోమీటర్లు మన జిల్లా నుంచి వెళ్తున్నందున పనులు కూడా త్వరలోనే ప్రారంభం అవుతాయని ఆమె తెలిపారు. తన పరిధిలో రాజమండ్రి అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు ఆమె స్పష్టచేశారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ఎప్పటికప్పుడు ఎక్కడెక్కడ ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయో తనదృష్టికి తీసుకువస్తున్నారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈసందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఎంపీ పురందేశ్వరి స్పందించారు. .గోదావరి పుష్కరాలకు సంబంధించి డిపిఆర్ గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, కొవ్వూరు వరకు అయ్యిందని, అయితే శాఖలవారీగా సమీక్ష చేయాలని కలెక్టర్ కి సూచించనట్లు తెలిపారు. మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీ, తిరుపతి లకు విమాన సర్వీసులు తీసుకొచ్చామని, వారణాసి తదితర ప్రాంతాలకు కూడా సర్వీసులు నడపాలని కోరామని తెలిపారు. గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అంచనా వెయ్యలేదని, అంచనాను బట్టి కేంద్రం కూడా సహకారం అందించేలా తమవంతు కృషి చేస్తామని ఎంపీ పురందేశ్వరి సూచించారు. దివాన్ చెర్వు ఫ్లై ఓవరు మంజూరు అయిందని ఆమె గుర్తుచేశారు. పనులు కూడా త్వరలోనే మొదలు పెడతారని, ప్రతిపాదించిన ఫ్లై ఓవరు వంతెనలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఉత్తరం, దక్షిణంఅనే బేధ భావం కేంద్ర ప్రభుత్వానికి లేదని, ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ కి కేటాయిస్తున్న నిధులే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర సెక్రటరీ బొమ్మల దత్తు అడబాల రామకృష్ణ ,పరిమి రాధా ఏపీ ఆర్ చౌదరి ,రజిని ,పడాల నాగరాజు, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ శెట్టిపల్లి శివ నాగరాజు ,వీర వీరాంజనేయులు , నెల ప్రసాద్, కందికొండ రమేష్ రవిశంకర్ ,యానాపు యేసు ,మోదీ సత్తిబాబు ,పై బోయిన సురేంద్ర ,తగరం సురేష్ ,కొల్లాపూ శీను తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వఆస్తిని నష్టం చేసినవారిపై ఫిర్యాదు చేస్తే మున్సిపల్ కమిషనర్,ప్రాంతీయ పరిపాలనాధికారి చర్యలేవి మామూళ్ల మత్తులో తేలుతున్నారా??

**యానం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** యానాం మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో త్యాగరాయ వీధిలో కొత్తగా కడుతున్న అపార్టెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టుదారుడు అపార్ట్మెంట్ ముందున్న మురికి కాలవలను మూసివేసి,మురికి కాలువలను విరగకొట్టి- ప్రభుత్వఆస్తిని నష్టం చేశారని ఆధారాలతో సహా, పలుమార్లు మున్సిపల్ కమిషనర్, ప్రాంతీయ పరిపాలనాధికారికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుపో పోవడం వెనక అంతర్యం ఏమిటి? ఈఅధికారులు మామూళ్ల నుత్తులో తేలుతున్నారా?? లేక అపార్టెంట్ యాజమాన్యం మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు అనుచరులని ప్రభుత్వ ఆస్తిని నష్టంచేసిన అపార్ట్మెంట్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా?? యానం నియోజకవర్గం లో ఎన్నో ప్రజాసమస్యలకు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. అపార్ట్మెంట్ యాజమాన్యం ఇసుక లోడులతో హెవీలారీలు మురికి కాలువల పైనుండి వెళ్లడం వలన, సిమెంటు గట్టులు విరిగిపోయి, మురికికాలువలో ప్రవహించే నీరు ఎటూవెళ్లకుండా అగిపోవడంతో, దుర్వాసనతో పాటు దోమలుచేరి ప్రజలు రోగాలబారున పడుతున్నారని, అదేవిధంగా పక్కనే ఉన్న సిమెంట్ రోడ్డును కూడా పాడుచేశారని, అపార్ట్మెంట్ కడుతున్నప్పుడు నుండి ఇదేపరిస్థితి నెలకొందని పలుమార్లు ప్రాంతీయ పరిపాలన అధికారికి,మున్సిపల్ కమిషనర్ పలుమార్లు పిర్యాదులు చేసినా స్పందించకుండా చోద్యంచూస్తూ మామూళ్ల మత్తులో తేలుతున్నారా? యానాంలో ఉన్న





ప్రభుత్వ అధికారులకు ప్రజాసమస్యలపై ప్రజలు-బాటసారులు-

వాహనదారులు పదేపదే అధికారులకు పిర్యాదులు చేస్తుంటే స్పందించడం లేదంటే దానివెనుక అపార్ట్మెంట్ యాజమాన్యం/ కాంట్రాక్టు దారుడు నుండి ఈఅధికారులకు భారీమొత్తంలో వసూళు (డబ్బులు) అందుతున్నాయా? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రజాసమస్య ఇదిఅని యానం నియోజవర్గంలో ఏ ప్రభుత్వ అధికారికైనా ఫిర్యాదుచేస్తే స్పందించకుండా మా- డబ్బులు మాకుఇస్తే చాలు అపార్ట్మెంట్ యాజమాన్యం మీ పనులు మీరు చేసుకోండి, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల పై మేమేమి స్పందించం అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారా? పుదుచ్చేరి నుండి ఏ- అధికారి అయినా యానం నియోజకవర్గం లో పనిచేయడానికి రాజకీయ నాయకులకు డబ్బులిచ్చి మరీ యానాం బదిలీలు చేయించుకుంటున్నారని యానాం నియోజకవర్గం అంటే ఒక బాతుగుడ్డు అని, యానం వెళితే కోట్లు సంపాదించుకోవచ్చు అని యానం వచ్చి ఇక్కడ ఉద్యోగాలు చేస్తూ ప్రజా సమస్యలపై స్పందించడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వ అధికారులు ప్రజా సమస్యలపై స్పందించి అపార్ట్మెంట్ ప్రక్కన ఉన్నసిమెంటు రోడ్డును పాడుచేసి మురికి కాలువలన విరగకొట్టి, మురికినీరు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్తిని నష్టంచేసిన అపార్టెంట్ యాజమాన్యం/కాంట్రాక్టుదారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యానం ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్ ను ప్రజలు-బాటసారులు వాహనదారులు- ఫిర్యాదుదారుడు కోరుతున్నామని తెలిపారు.

# సీఐ సతీష్ కుమార్ హత్య కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలి

ప్రజలను రక్షించే పోలీసులకే రక్షణ కరువు

మార్కాపురం డివిజన్ కమిటీ సభ్యులు

యడవల్లి రామయ్య డిమాండ్

**పుల్లల చెరువు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సీఐ సతీష్ కుమార్ మృతి కేసును సిబిఐ అప్పగించాలంటూ మార్కాపురం డివిజన్ కమిటీ సభ్యులు యడవల్లి రామయ్య డిమాండ్ చేశారు.రాజకీయ హత్యేనని, దానిని అనుమానాస్పద మరణంగా చూపించే ప్రయత్నాలు చేసి ప్రజలను మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయని శాలివాహన సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాలివాహన సంక్షేమ సంఘం మార్కాపురం డివిజన్ కమిటీ సభ్యులు యడవల్లి రామయ్య,వరికెలు పోలయ్య, ఆర్ వెంకట్రావు, సుబ్రహ్మణ్యం,మద్దికుంట్ల రవి, దగ్గుపాటి సీతారామయ్య తదితరులు అన్ని మండలాల నాయకులు శనివారం సంక్షేమ సంఘం కార్యాలయంలో తీవ్రమైన ఆవేదనతో ఖండన చేశారు.సీఐ సతీష్ ఒక పోలీస్ అధికారి, సాధారణ పౌరుడు కాదని ప్రభుత్వం గుర్తించాలి, ఇలా ఒక ఉన్నతాధికారిని కూడా రక్షించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడం రాష్ట్ర పోలీసుల్లో కూడా అభద్రతా భావాన్ని పెంచుతోందని వారు ఆవేదన చెందారు. ఆ కేసులో సాక్షిగా ఉన్న సతీష్కు తగిన భద్రత కల్పించకుండా నిర్లక్ష్యం చూపడం హత్యకు దారితీసిందని వారు వ్యక్తం చేశారు. సతీష్ కుమార్ హత్య కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని, అసలు నిందితులను బయటకు తీయడమే కాకుండా వారికి, వారిని ప్రోత్సహించిన వారికి, కఠినమైన శిక్షలు



విధించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని శాలివాహన సంఘాలు, బీసీ సంఘాల నేతలు కలిసికట్టుగా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయాలని వారు తెలిపారు. సీబీఐ విచారణ తప్ప ఈ కేసులో సరి అయిన న్యాయం సాధ్యం కాదని, దర్యాప్తును కేంద్ర ప్రభుత్వానికి అప్పగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా శాలివాహన సోదర సోదరీమణులతో పాటు బీసీ కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకులను కలుపుకొని మహా ఉద్యమం చేపట్టే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. సతీష్ కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

## గిరిజన గ్రామం బవురువాక మురళిరాజు పర్యటన

బవురువాక నందా ధన గారి పలకరించిన మురళిరాజు




**ప్రత్తిపాడు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం గిరిజన గ్రామం బవురువాక గ్రామానికి చెందిన నందా ధన ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు వారిని కాకినాడ లక్ష్మీ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సంప్రదించి ఇంటికి వచ్చాక ధన గారిని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ గిరిజన నిరుపేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బవురువాక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ ,వైస్సార్సీపీ నాయకులు లక్ష్మి ,శేశెట్టి కోదండ ,సతీష్ రాజు ,ఎంపీటీసీ నానిపల్లి చంటి ,బొల్లు నాగేశ్వరరావు గారు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ రద్దు చేయాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడగిరి బాబు



**ప్రత్తిపాడు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం శరభవరం గ్రామంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి కార్యకర్తలను నాయకులు కలిశారు. గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామమును ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు వైసిపి పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు.

అఖండ భూమి

ఆదివారం 16-11-2025

# ప్రాణ స్నేహితుడు రామశర్మ చెప్పిన వాటిలో వాస్తవం లేదంటారా

మేము చెప్పింది తక్కువే

నిరూపించుకోవాల్సిన బాధ్యత భరత్ రామ్‌పై ఉంది

: మజ్జి రాంబాబు

- త్వరలోనే అన్నీ బయటపెడతాం

- రామశర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమే

- భరత్ రామ్ దారుణాలు మాటల్లో చెప్పలేనివి :

యిన్నమూరి దీపు






**రాజమహేంద్రవరం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ దోపిడీల చిట్టా ఒక్కొక్కటిగా వింటుంటే చాలా ఆశ్చర్యం వేస్తోందని, దోసేసినోడి కళ్ళకు అందరూ దోచినట్లే కనిపిస్తారనే చందంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వ్యవహారం ఉందని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, మార్కండేయస్వామి ఆలయం మాజీ చైర్మన్, 23వ డివిజన్ ఇన్‌ఛార్జ్ యిన్నమూరి దీపు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ప్రజల కోరికకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై నిరాధార ఆరోపణలు చేయడం దారుణమన్నారు. లేనిపోని అవినీతి ఆరోపణలు అంటగడుతున్న భరత్ నిజస్వరూపం గురించి ఒక్కొక్కరూ ఒక్కో విధంగా వాస్తవాలు చెబుతున్నారన్నారు. తాజాగా ఆయన ప్రాణస్నేహితుడు రామశర్మ చెప్పిన మాటలు చూసాక భరత్ లో ఇంత అవినీతి దాగి ఉందా అని ఆశ్చర్యం వేసిందన్నారు. ఇసుక నుంచి 20 లక్షలు, గ్రావెల్ నుంచి 30 లక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక వ్యక్తి దగ్గర నుంచి నెలకు 60 నుంచి 70 లక్షల చొప్పున ఏడాదికి 7 కోట్లు వసూలు చేశారని, మరి ఐదేళ్లలో 35 కోట్లు కేవలం ఒక వ్యక్తి ద్వారా దోచేస్తే, మిగిలిన ఆరు నియోజక వర్గాల్లో మైన్స్ వంటి కూడా ఉన్నందున ఇంకెంత దోచేసాడో అని లెక్కలు వేస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగమానదన్నారు. అధికారంలో ఉండగా అవినీతి చక్రవర్తిలా రాజా ఆఫ్ కరప్షన్ మాదిరిగా పార్లమెంట్ పరిధిలో ఇష్టారాజ్యంగా దోచేసుకుని ఇంకా నీతి కబుర్లేంటి భరత్ రామ్ అంటూ నిలదీశారు. ఎన్నికల ముందు భరత్ రామ్ భాగోతం తెల్సి 25 శాతం కమిషను చొప్పున దోచేశారని తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, తాము అంటుంటే ఉలిక్కిపడిపోయి ఆధారాలతో నిరూపించాలని ఛాలెంజ్ లు చేసిన విషయాన్ని మజ్జి రాంబాబు గుర్తు చేశారు. ఇప్పుడు భరత్ రామ్ ప్రాణస్నేహితుడు రామశర్మ విప్పిన అవినీతి చిట్టా చూస్తుంటే, 25శాతం కాదు, 50శాతం దోచేసినట్లు అర్థం అవుతోందన్నారు. ఆధారాలు లెక్కలతో సహా రామశర్మ ఆరోపణలు చేస్తే ఖండించే స్థాయిలో కూడా భరత్ రామ్ లేదన్నారు. నీతిపరుడు అన్నట్టు భరత్ రామ్ ఇచ్చిన ఫోజులు, బిల్డప్ లు ఆహా ఓహో అన్నట్టు ఉండేవి ఇప్పుడు అవినీతి చిట్టా చూసాకా అబ్బో అమ్మో అని జనం వాపోతున్నారన్నారు. ఇంకా ఎవర్ని నమ్మించాలని చూస్తున్నారండి భరత్ రామ్ అంటూ ప్రశ్నించారు. అవినీతి చక్రవర్తి భరత్ రామా... తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును విమర్శించేదంటూ నిలదీశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పారదర్శకంగా పనిచేస్తూ, అధికారంలో ఉండగా భరత్ రామ్ చేసిన నిర్వాకాన్ని సరిదిద్దుతూ ప్రజలకు ఎక్కడ ఏది అవసరమో గుర్తించి అభివృద్ధి చేస్తున్నారని, అది చూసి ఓర్వలేక పోతున్న భరత్ రామ్ ఏం మాట్లాడుతున్నారో కూడా అతనికే తెలియడం లేదన్నారు. భరత్ రామ్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. యిన్నమూరి దీపు మాట్లాడుతూ మీడియా సాక్షిగా భరత్ రామ్ గురించి రామ శర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమన్నారు. తానంటే అన్నీ భరించి పోనిలే అని ఊరుకున్నానని, ఇప్పుడు రామశర్మ చెప్పింది విన్నాక ఇంత దారుణంగా స్నేహితులను వాడుకున్నారా అనిపిస్తోందన్నారు. తాను వైకాపాలోకి రాను మొదటి నుంచి టిడిపి అని చెబితే, అధికారులతో దాడులు జరిపిస్తే, మీ వ్యాపారాల సంగతి చూస్తా అంటూ బెదిరించి వైసిపిలోకి బలవంతంగా చేరేలా చేసిన భరత్ ఎన్ని రకాలుగా తనన్ను ఇబ్బంది పెట్టాలో అని రకాలుగా ఇబ్బంది పెట్టారని యిన్నమూరి దీపు వివరించారు. అయితే అన్నీ భరించి చివరకు బయటకు వచ్చేసి తన సొంత గూటికి చేరితే ఎమ్మెల్యే వాసు తనను దగ్గరకు తీసుకుని ఎంతో గౌరవంగా చూస్తున్నారన్నారు. స్నేహితుడు అయివుండి కూడా భరత్ దారుణంగా వ్యవహరించాడని మండిపడ్డారు. ఇప్పుడు రామశర్మ చెప్పిన తర్వాత ఇంకా మారలేదా అనిపిస్తోందన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును ముసలోడు అంటూ దుర్భాషలాడారని, ఇటీవల ఎమ్మెల్సీ సోము వీర్రాజు చెప్పినదాన్ని బట్టి చూస్తే ఆయన్ని కూడా లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, పెద్దలంటే భరత్ రామ్‌కు కనీస గౌరవం కూడా లేదన్నారు. ఇప్పుడు రామశర్మ ఇంటికి రౌడీలను పంపించి జుగుప్స కరంగా వ్యవహరించడం చూస్తుంటే అసలు పెద్దవాళ్ళంటే ఎందుకు భరత్ కి అంతటి కక్ష అనిపిస్తోందన్నారు. ఇలా స్నేహితుడి తల్లిదండ్రుల మీదికి రౌడీలను పంపడం న్యాయమా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసం ఏ పన్నైనా, ఎలాగైనా చేయడానికి వెనుకాడని తీరు భరత్ రామ్‌దని, రాజకీయాలను స్వచ్ఛంద సేవగా భావించి పనిచేసే మనస్తత్వం తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌దని అన్నారు. అది నిస్వార్ధపరుడైన తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు, దోపిడీలు, దాడులు చేసి అవినీతి చక్రవర్తి మార్గాని భరత్‌రామ్‌కు ఉన్న తేడా అని యిన్నమూరి దీపు అన్నారు. ఇప్పటికైన భరత్ రామ్ తీరు మార్చుకోకపోతే అతని అవినీతి చిట్టా అంతా ఆధారాలతో బయటపెడతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కడలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, ముత్యం సత్తిబాబు, ముద్రగడ జయరామ్, షేక్ బషీర్, చాపల చిన్న రాజు, మదినా సాహెబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వజ్రకూటం శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం-చూసిన కనులదే భాగ్యం



కళ్యాణం అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదానం

**ప్రత్తిపాడు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ సత్యవతి దంపతులు,గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్ ఆధ్వర్యంలో కోలా వెంకటేష్,గోపికశ్రీ దంపతుల చేతుల మీదుగా శ్రీలక్ష్మీ సమేత వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అత్యంత వైభవోపేతంగా, కన్నుల పండుగగా నిర్వహించారు.తెల్లవారు జామున 4 గంటలకు ముందే బ్రహ్మ ముహూర్తానికి స్వామి అమ్మవార్లకు మేల్కొలుపు సేవ,పూజలతో స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవానికి అంకురార్పణ చేశారు.ఉదయం 8 గంటల నుండి పూర్ణ కుంభంతో స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించి తీర్చి దిద్దిన వాహనంలో ఆది దంపతులను వీధి వీధిన ఊరేగించారు.భక్తులు అందరికీ స్వామి,అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు.కోలా వెంకటేష్,గోపికశ్రీ దంపతులచే వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు,వేద మంత్రోచ్ఛారణలతో హోమాన్ని నిర్వహించిన అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణం జరిపించారు.కీర్తి వెంకట సుభాష్ కీర్తి అచ్చిరాజు,సకురు విష్ణుమూర్తి,కీర్తి వెంకట్రావు,కీర్తి సత్తిబాబు,కేళంగి లోవరాజు,చిన్నారి దొరబాబు,కేళంగి బుచ్చిరాజు,కీర్తి రాజు, కీర్తి నాగేశ్వరరావు,కీర్తి రామకృష్ణ,వాసంశెట్టి సూరిబాబు, కందిపల్లి సూరిబాబు తదితరులు కళ్యాణానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబీ,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,తలపంటి బుజ్జి, నాయకులు ఈగల దేవుళ్ళు, సాదనాల లక్ష్మీ బాబు,గౌతు నాగు తదితర నాయకులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ నిరసిస్తూ 11న ర్యాలీ విజయవంతం

-ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్న చంద్రబాబు

చవకబారు రాజకీయాలు వద్దు..

-ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం, ఆపడం ఎవరితరం

-8 వ వార్డు రచ్చబండ కార్యక్రమంలో

మాజీ ఎంపీ భరత్







**రాజమహేంద్రవరం, నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తేవడం ద్వారా ఈనెల 11వ తేదీనపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించామని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు ఘూరిటి మోసాలపై 9 వ వార్డు రచ్చబండ కార్యక్రమం స్థానిక జె.యన్.రోడ్, రామాలయం దగ్గర శనివారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగ మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 9 వార్డుకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జీ దాసి వెంకటరావు ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి సూపర్ సిక్స్ మోసం ఫిక్స్ అంటూ పబ్బం గడిపేద్దామంటే కుదరదని భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మేద్దాం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది అని భరత్ అన్నారు. ర్యాలీ లో పలువురు నాయకులు నా మీద సుమారు 26 మంది మీద కేసులు పెట్టడం జరిగింది అని తాటాకు చప్పుళ్లకు బెదిరేది లేదని, పోరాటం తప్పదు అని హెచ్చరించారు. నీచ నికృష్ట రాజకీయాలను మానాలని ఈవీఎం ఎమ్మెల్యే కు హితవు పలికారు.. పోలీస్ సిబ్బంది కూడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని ఎల్లవేళల మీదే అధికారం అని విర్రవీగవద్దనీ మాకు అవకాశం వచ్చిన రోజు అన్ని తలక్రిందులు అయిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకేయ వివాహ మహోత్సవ కార్యక్రమం



**పుల్లల చెరువు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పులల చెరువు మండల కేంద్రమునందు ఉప్పల వెంకటస్వామి ,ఉప్పల సుబ్బలక్ష్మి , కుమారుడు పుల్లలచెరువు మండల ఈనాడు పత్రికేయులుగా పనిచేస్తున్న ఉప్పల కార్తికేయ వివాహ మహోత్సవం వినుకొండ లోని ఏనుగుపాలెం రోడ్డులోనీ శారదాంబ కళ్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు. జనసేన నాయకులు పాత్రికేయులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి





**ఆత్మకూర్ శ్రీశైలం అఖండ భూమి న్యూస్ 15:** ఆత్మకూరుగిరిజన స్వాతంత్ర్య పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా150వ జయంతిని జనజాతీయ దివాసుగా పురస్కరించుకుని శ్రీశైలం నియోజకవర్గ %దీబీ% పార్టీ కార్య నిర్వాహక సభ్యులు శభానా అధ్యక్షతన జనజాతీయ గౌరవ దివాస్ వేడుకలు అమలాపురం చెంచుగూడెంలి నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా శభానా గిరిజనులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భగవాన్ బిర్సా ముండా గారు గిరిజనుల భూమి హక్కులను బ్రిటిష్ వారి నుండి ఎలా పోరాడి సాధించాడో అలాగే గిరిజనులు ఐక్యమంత్యంగా ఎలా ఉండాలో, గిరిజనాల సంక్షేమ కొరకు ఆయన పోరాడిన విధానాన్ని వివరించి ఆయన కేవలం 25 ఏళ్ల కే గిరిజనుల స్వాతంత్ర్యం కోసం ప్రాణాల్ని వదిలిన విధానాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు.. అలాగే 2024-2025 సంవత్సరం నుండి గిరిజనులకోసం ప్రారంభించబడినధాత్రి ఆభా- జనజాతీయ గ్రామ ఉత్కర్షిణి కార్యక్రమం (%ణూ-జీ+ఖూ%)ద్వారా దేశంలోని అన్ని గిరిజన గ్రామాల అభివృద్ధి గురించి కూడా వివరించారు.. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి అన్వర భేగం మండల పరిషద్ అధికారి ఉమ్మర్ మరియు ఇతర మండల అధికారులు, గ్రామం పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు...

# విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసన్ సోదరుడుకు ప్రభుత్వ ఉద్యోగం.



**ఆలమూరు, నవంబర్ 15(అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసెన్ జీవన్ సోదరుడు సుంకర అలెక్స్ జీవన్ కు ప్రభుత్వ ఉద్యోగ నియమాక పత్రాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు.విధి నిర్వహణలో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న సందర్భంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పటి ఆలమూరు ఎస్సై అశోక్ తో పాటు ఆత్రేయపురం స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బ్లెసెన్ లు మృతి చెందిన విషయం తెలిసిందే. బ్లెసెన్ మృతితో కారుణ్య నియమాకలలో భాగంగా ఆయన సోదరుడు అలెక్స్ జీవన్ కు రామచంద్రపురం జూనియర్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ఉత్తర్వులు కాపీని శనివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా తీసుకున్నారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్న అలెక్స్ జీవనను ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

# మర్రిపాలెం లో సిసి డ్రైనేజ్ పనులు ప్రారంభం

సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గర్రంగి రాజేశ్వరి



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** మండలంలో మూలపేట పంచాయతీ మర్రిపాలెం లో గ్రామపంచాయతీ నిధులు ద్వారా సిసి డ్రైనేజ్ పనులకు సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గర్రంగి రాజేశ్వరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో మూలపేట, మర్రిపాలెం గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులకు ఇనుప మెట్లు నిర్మించడం జరిగిందని తెలిపారు. పంచాయతీ నిధులతో ప్రజలకు అవసరమైన చోట అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్ రవీంద్ర వైస్ సర్పంచ్ బుక్క చంటి వార్డు మెంబర్లు లక్ష్మి పీసా ఉపాధ్యక్షులు దేపూరి రాజబాబు కార్యదర్శి పరిమళ సతీషు కోటమి నాయకులు శ్రీరాములు చలపతిరావు బిత్తర దేవి గ్రామస్తులు బిత్తర కళ్యాణం రాజు భీమవరపు శారద డివోజి చిన్నదేముడు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

టిడిపి బూత్ ఇన్చార్జిలు నియామకం

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు, కో-ఆపరేటివ్ చైర్మన్ సుమ్మర్ల సాంబశివరావు



**నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి టీడీపీ కార్యకర్త పనిచేయాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు కో-ఆపరేటివ్ చైర్మన్ సుమ్మర్లసాంబశివరావు అన్నారు. శనివారం మండలంలో కొయ్యూరు గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ముందుగా ఈ సమావేశంలో బూత్ ఇన్చార్జిలను నియమించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల్లో గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి గెలిపించడమే ప్రధాన కర్తవ్యం గా కష్టించి పనిచేసి టిడిపి పార్టీ జెండాను ఎదురు వేయడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేయాలని సూచించారు. ఎంపిక చేసిన అభ్యర్థులు ఉత్సాహవంతులు పార్టీకి అనునిత్యం కష్టపడే వ్యక్తులను ఎంపిక చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి తోకల దేవి మండల ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బంటు లక్ష్మణ్ యూనిట్ ఇన్చార్జిలు లోతా సింహాచలం గాలి చిన్నారావు కో కస్టర్లు కీర్తి కుమార్ పాడి వెంకటేశు గ్రామ కమిటీ అధ్యక్షులు పోలిశెట్టి చంద్రరావు పొట్టిగా అర్జునరావు టిడిపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

సిపిఐ పార్టీ అల్లూరు జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ పిలుపునిచ్చారు . శనివారం మండలంలో కార్మిక పాలెం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సమితి సమావేశం పొట్టు కూరి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో తమ పార్టీకి బలమున్నచోట అభ్యర్థులను నిలబెట్టేందుకు కార్యకర్తలు ఎప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈనెల 18న అల్లూరు జిల్లాలో మారేడుమిల్లి గ్రామంలో జిల్లా గిరిజన సమైక్య ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కొయ్యూరు మండలం నుండి అత్యధిక జన సమీకరణ చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్ష రాలు వంతల లక్ష్మి గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వియ్యపునానాజీ మాజీ ఎంపీటీసీ సేదరి నాగరాజు మాజీ సర్పంచులు గుమ్మా రాంబాబు కుడుముల రాజబాబు పొట్టిక మల్లేష్ అల్లం పైడితల్లి నీలపు నాయుడు సూర్ల కొండమ్మ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సొంతింటి కల సాకారం

ఆనంద వ్యక్తంతో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు



**పుల్లల చెరువు నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలోనీ చెంచు కాలనీలో నిర్మించిన పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పుల్లలచెరువు మండలం ఏవో మరే దాస్ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్లలో గృహప్రవేశం సందర్భంగా పుల్లలచెరువు మండలం చెంచుగూడెంలో పీఎం జన్మన్ పథకం కింద నిర్మించిన గృహాలలో లబ్దిదారుల చేత గృహప్రవేశం చేయించారు.. చెంచుగూడెం వాసులు వారి సొంతింటి కల సాకారం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి కృత్ఞ్ఞతలు తెలిపారు. తమ ఇళ్లలోకి సంతోషంగా గృహ ప్రవేశం చేరారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ జాను మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు ఇళ్లు నిర్మిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల హౌసింగ్ ఏఈ జాను ,ఏవో మరేయదాస్, , హౌసింగ్ . వర్కింగ్ ఇన్స్పెక్టర్ కాశం, చంచు గిరిజన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హాయములోనే ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు



రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్

**కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** బాలవరంలో ఏకలవ్య పాఠశాలను గతంలో టిడిపి ప్రభుత్వమే మంజూరు చేసి నేడు అదే ప్రభుత్వము ప్రారంభించడం శుభ పరిణామం అని రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలో బాలారం గ్రామంలో నిర్మించిన ఏకలవ్య పాఠశాలను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్చువల్గా ప్రారంభించారు. ముందుగా స్థానిక సర్పంచి అప్పన అప్పలనరస ఎంపీపీ రమేష్ బాబు జిసిసి మాజీ చైర్మన్ ప్రసాదు ప్రత్యక్షంగా పాఠశాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ మాట్లాడుతూ 2015 సంవత్సరంలో అప్పటి విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పాఠశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు అప్పట్లోనే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాలారంలో భవన నిర్మాణం కోసం స్థలాన్ని కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు తిరిగి అదే ప్రభుత్వము ఈ పాఠశాలను నిర్మించిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే పాఠశాలలకు మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని గతంలో కూడా గురుకుల పాఠశాలను, బాలారంలో హైస్కూల్ను మంజూరు చేయడం జరిగిందన్నారు. పరుచువల్గా ఏకలవ్య పాఠశాలను ప్రారంభించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కొయ్యూరు మండల ప్రజలు అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బడుగు రమేష్ ఎంపీడీవో. ప్రసాదు తాసిల్దార్ ప్రసాదు ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి దాడి శ్రీరామ్మూర్తి కూటమి నాయకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# సమ్మక్క సారక్క తల్లి జ్యోతిష్యాలయం...!!




**ములుగు జిల్లా నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** గణపతి గురూజీ శ్రీ మేడారం 9515026714 శ్రీ మేడారం సమ్మక్క సారక్క తల్లి జ్యోతిష్యాలయం భార్యభర్తల, వ్యాపారం, కుటుంబ, వివాహ, సంతానం మరియు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చెప్పబడును స్త్రీ వశీకరణ - పురుష వశీకరణ చేయబడును సెల్ఫోన్ ద్వారా మీకు జ్యోతిష్యం చెప్పబడును సర్వేజనా సుఖినోభవంతు...

# వధూవరులను ఆశీర్వదించిన అంజయ్య స్వామి....



**ఆలేరు నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన ఉప్పల నాగలక్ష్మి ప్రభాకర్ ల ఏకైక కుమార్తె నాగజ్యోతి వివాహం శనివారం నాడు హైదరాబాదులోని కొంపల్లిలో చందర్తో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కైలాసపురం ఆలయ వ్యవస్థాపక అర్చకులు, భక్తి రత్న అవార్డు గ్రహీత, ఐవిఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి అభిషేక లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని జాతరపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు నాగమణి, జ్యోతిలో ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని ఆనంద్ గౌడ్, నాయకులు పాండురాజు బాలయ్య, శ్రీనివాస్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# ఇందిరమ్మ ఇంటి కోసం కలెక్టర్ ను కోరిన చిన్నారి

చిన్నారి ధైర్యాన్ని అభినందించిన కలెక్టర్....



**మోట కొండూరు నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** తమకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని జిల్లా కలెక్టర్ హనుమంతరావును ధైర్యంగా అడిగిన విద్యార్థి కీర్తి కుమార్. వెంటనే ఎంపీడీవో తో మాట్లాడి విచారించగా కీర్తి కుమార్ తల్లిదండ్రులకు సొంత ఇంటి స్థలం లేకపోవడంతో ఇల్లు మంజూరు కాలేదని ఎంపీడీవో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థి ధైర్యాన్ని జిల్లా కలెక్టర్ మెచ్చుకొని అభినందించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు సరిగా అందడం లేదని, ఇందిరమ్మ ఇల్లు రాలేదని జిల్లా కలెక్టర్ ను ధైర్యంగా అడిగిన విద్యార్థి కీర్తి కుమార్, సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఎంపీడీవోను విచారించగా సొంత ఇంటి స్థలం లేకపోవడంతో ఎల్ టు లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని జిల్లా కలెక్టర్కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీర్తి కుమార్ ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకు బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

# వ్యాక్సిన్ వేయించుకున్నారా..?

మీ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నట్టే..?

వెంటనే డి - డైమర్ టెస్ట్ చేయించుకోండి...




**ప్రతినిధి బాలకృష్ణ నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** లండన్ నవంబర్ 2025 - వ్యాక్సిన్ వేయించుకున్నారా..? మీ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నట్టే..? ప్రస్తుతం ఈ వార్త ఇన్స్టాగ్రామ్ లో ఫేస్ బుక్ లో వైరల్ గా మారింది. అవునండి..! కంగారు పడవలసిన అవసరం లేదు కానీ మీరు ప్రమాదంలోనైతే ఉన్నారు కాబట్టి వెంటనే బ్లడ్ టెస్ట్ చేసే వారి దగ్గరకు వెళ్లి డి డైమండ్ అనే టెస్ట్ చేయించుకొని మీ రక్తం యొక్క సాంద్రత ఎలా ఉంది. పలుచగా ఉన్నదా. చిక్కబడిపోయిందా. తెలుసుకొని వెంటనే డాక్టర్ని సంప్రదించండి. ఒకవేళ కనుక మీరు నిర్లక్ష్యం వహిస్తే దానివలన మీరు మీ కుటుంబ సభ్యులు మీరు మీ జీవితం,మీ ఆరోగ్యం చాలా నష్టపోయే పరిస్థితి ఉంది. కోవిడ్ వల్ల దాదాపు 7 లక్షల మంది చనిపోయారని అంచనా. అదే కోవిడ్ ( కోవిషీల్డ్) వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల 7 శాతం మందిలో బ్లడ్ క్లాట్స్ ఏర్పడి హార్ట్ ఎటాక్స్, వచ్చే ప్రమాదం ఉందని కోవిషీల్డ్ తయారీ సంస్థ ఆస్ట్రా జెనెక స్వయంగా కోర్టుకు తెలియజేసింది. నిజానికి యూకే కన్నా ఇండియాలో కోవిడ్ షీల్డ్ వ్యాక్సిన్ దాదాపు 90% ప్రజలు వేసుకున్నారు చాలా సంవత్సరాలు అయ్యింది పర్వాలేదని నిర్లక్ష్యం వహిస్తే అది జీవితాన్ని పాడు చేసుకున్న వారవుతారు. ఇండియాలో కోవిషిల్డ్ వేసుకున్న వారిలో అనేకమంది యువకులు బ్లడ్ క్లాట్స్ అయి చనిపోయిన వారు, బ్లడ్ బ్రెయిన్ లో క్లాట్స్ అయి హాస్పటల్ చికిత్స పొందినవారు. పొందుతున్న వారు అనేకమంది. కోవిషీల్డ్ వేసుకున్న వారిలో 7 శాతం వాళ్లు నష్టపోయి ఉన్నారు... అంటే అందులో మీరు ఉంటే...? దయచేసి నిర్లక్ష్యం వద్దు. వెంటనే బ్లడ్ టెస్ట్ చేయించుకొని డాక్టర్లని సంప్రదించండి. లేదంటే మీ ప్రాణాలకే ప్రమాదం.అని ఆరోగ్య నిపుణులు వి సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య






**ఆలేరు నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** సూర్యపేట జిల్లా కేంద్రంలోని సదాశివరెడ్డి ఫంక్షన్ హాలులో సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు యార్కల కౌశిక్ రెడ్డి వివాహం శనివారం నాడు ప్రవళికతో జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై, గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం భువనగిరి పట్టణంలోని ఎస్విఎం ఫంక్షన్ హాల్ లో నమస్తే తెలంగాణ జిల్లా స్టాపర్ శ్రీకాంత్ కుమారుడు మాన్విక్ రామ్ మొదటి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# ఆదుకోడానికి మంచి మనసుంటే చాలని నిరూపించిన ఘటన

- అరుదైన వ్యాధికి గురైన నిహార్ ఆరోగ్యం కుదుటపడాలి
- దాతల దృష్టికి తీసుకెళ్లిన సుభానికి, స్పందించిన నక్కా దేవికి అభినందనలు
- దాతృత్వం చాటుకున్న దాతలకు ధన్యవాదాలు
- చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే వాసు
- వైద్య ఖర్చులకు పోను రెండు లక్షల ఫిక్స్ డిపాజిట్ పత్రం అందజేత
- సదరన్ సర్టిఫికెట్ వచ్చాక పెన్షన్ అందే ఏపాటుచేస్తానని హామీ



**రాజమహేంద్రవరం నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** అరుదైన వ్యాధి బారిన చిన్నారి త్వరగా కోలుకోవాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఆదుకోవడానికి చొరవ చూపిన స్వచ్ఛంద సేవకుడు సుభానిని, దాతృత్వం చూపిన దాతలను ఎమ్మెల్యే వాసు అభినందించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే వాసు తెలియజేస్తూ, నిహార్ అనే చిన్నారి బ్రెయిన్ లో నీరు చేరడం (హైడ్రో సీఫెలిస్) అనే అరుదైన వ్యాధి బారినపడ్డాడని తెలిపారు. చిన్నారితండ్రి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని , వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేకపోవడాన్ని గమనించిన స్వచ్ఛంద సుభాని ఈనెల 6వ తేదీన సమస్య పూర్వాపరాలు వివరిస్తూ, సాయం అందించాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో అప్ లోడ్ చేసారని, దాంతో వదాన్యులు స్పందించి మూడు లక్షల రూపాయలు సమకూరిందని వివరించారు. హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి ట్రీట్ మెంట్ కి సొమ్ము తగ్గించేలా చూడాలని యువనాయకుడు నక్కా దేవి వరప్రసాద్ ద్వారా తన దగ్గరకు రావడంతో హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడితే పెద్దమనసుతో తగ్గించి వైద్యం అందించడానికి అంగీకరించారని తెలిపారు. వైద్యానికి ఒన్ టైం సెటిల్ మెంట్ కింద ట్రీట్ మెంట్ చార్జీల కోసం లక్షరూపాయలు వైద్యం కోసం జమచేసేసి, మిగిలిన రెండు లక్షల రూపాయలు చిన్నారి పేరున ఫిక్స్ డిపాజిట్ చేసారని తెలిపారు. ఈసందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు ఫిక్స్ డిపాజిట్ సర్టిఫికెట్ ని ఎమ్మెల్యే వాసు అందజేసారు. ఇది గర్వపడే , సంతోషించే విషయమని ఎమ్మెల్యే వాసు అన్నారు. పెద్ద పెద్ద సంపనులున్నా సమస్య వస్తే స్పందించే గుణం ఉండదని ఆయన అన్నారు. అయితే స్పందించడానికి చేతిలో ఏమీ ఉండక్కర్లేదు, మంచి మనసు ఉంటె , మంచి ఆలోచన ఉంటె ఎలాంటి వారినైనా ఆదుకోగలమని ఈ సంఘటన నిరూపించిందని ఆయన అన్నారు. సుభాని ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు కాలినడక విజయవాడ వెళ్లే భవాని స్వాముల ఆకలి దప్పులు కూడా తీర్చడం చూశానని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఈవిధంగా మత సామరస్యాన్ని కాపాడేవిధంగా కృషి చేస్తున్న సుభాని ఈ చిన్నారి విషయంలో స్పందించిన తీరు ఇందుకు సహకరించిన దాతలకు , అలాగే ఈ సమస్యను తన దగ్గరికి తెచ్చిన నక్కా దేవి వరప్రసాద్ ని అభినందిస్తున్నట్టు తెలిపారు. భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. గతంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి సాయం అందించేవాడినని, ఇప్పుడు ప్రతి 15రోజులకు ఒకసారి ఇస్తున్నానని అన్నారు. నిహార్ కి వైద్యం అంది కోలుకోవాలని అయన ఆకాంక్షించారు. సదరన్ సర్టిఫికెట్ వచ్చాక పెన్షన్ కూడా అందే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బేబీ రికవరీ అవ్వాలని దేవుని ప్రార్థిద్దామని అన్నారు.

# విద్య, వైద్యాన్ని పాలకులు ప్రజలకు అందించకపోవడంతో పేద ప్రజల కష్టమంత విద్య, వైద్యానికి సరిపోవడం లేదు







సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు....

**భువనగిరి నవంబర్ 15. (అఖండభూమి న్యూస్):** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన పాలకులు రాజ్యాంగంలోని విద్య, వైద్యాన్ని పేదలకు అందించకపోవడంతో ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక పరిస్థితులలో ఏమాత్రం మార్పు రాలేదని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం మూడవరోజు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలు ఆరుగాలం కష్టపడి పండించిన మొత్తాన్ని విద్య, వైద్యానికి సరిపోవడంలేదని తెలిపారు. ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు, ముగ్గురు కాపురాలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం అంటే ఇందిరమ్మ ఇల్లు అంటున్నారు తప్ప నివాస స్థలాలు పేదలకు పంపిణీ చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అనాజిపురం గ్రామంలో అనేక వార్డులలో మురికి కాలువల సమస్య ప్రధానంగా ఉన్నదని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం నిధులు కేటాయించి నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని వార్డులను సర్వే చేసి ప్రజల నివాసాలపై నుండి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించాలని ఈ సందర్భంగా ఆయన విద్యుత్ శాఖ అధికారులను కోరారు.ప్రభుత్వం ప్రధానంగా అత్యంత కీలకంగా ఉపయోగపడేది విద్య, వైద్యానికేనని చెప్పారు. అనేకమంది తమ పిల్లలను ప్రైవేటు రంగంలో డబ్బులు పెట్టి చదివించలేక, ప్రైవేటు హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక అప్పుల పాలు అవుతున్నారని వివరించారు. ప్రైవేటు హాస్పిటల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేక అనేకమంది తమ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అని తెలిపారు. వెంటనే ప్రభుత్వం విద్య, వైద్యాన్ని ప్రభుత్వ రంగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజల సామాజిక, ఆర్థిక శాఖలలో పెను మార్పులు తీసుకురావడానికి విద్య, వైద్య రంగాలు కీలకంగా మారాయని అన్నారు. ప్రభుత్వాలు పేదల సమస్యల పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు కొండాపురం యాదగిరి, శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నాయకులు బోల్లపల్లి స్వామి, గంగాధరి రాజు, భాను, ప్రకాష్, వెంకట్, స్వామి, మహేందర్, ఎండి అజ్జు, తదితరులు పాల్గొన్నారు....

# సిపిఐ బస్సు జాతను బెల్లంపల్లి నాయకులు కార్యకర్తలు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు



**బెల్లంపల్లి నవంబర్ 15(అఖండ భూమి న్యూస్):** శనివారం కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి సీపీఐ బస్సు జతను ప్రారంభించిన నాయకులు.ఈ బస్సు జాతకు రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,తక్కల్లపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మారుపాక అనిల్ కుమార్ డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె.మణికంఠ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుల నాయకత్వంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి ప్రారంభమై మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రం మీదుగా బెల్లంపల్లి కీ చేరుకున్నారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే తక్కల్లపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి లు మాట్లాడుతూ... భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1925 డిసెంబర్ 26న సిపిఐ ఆశీర్వదించి న తరువాతనే మొట్టమొదటిగా సిపిఐ డిమాండ్ చేసిందని,ఆ దిశగా పోరాడిన చరిత్ర సిపిఐది అని,భారతదేశ గడ్డపై 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్మించి నటువంటి పార్టీ సిపిఐ అని స్వాతంత్ర్యం అనంతరం అంతరాలు లేని సమాజం కోసం భూ సంస్కరణలు అమలు కోసం పీడిత తాడిత ప్రజలకు అండగా వెట్టిచాకిరి విముక్తికై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి రజాకారులను తరిమి కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీని దున్నేవానికి భూమి నినాదంతో దొరల గడియలను బద్దలు కొట్టి పేదవాడికి భూములు పంచిన చరిత్ర సిపిఐదని అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారి కోసం వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. డిసెంబర్ 26న.ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఎందుకోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సిపిఐ 100 వందేళ్ళ ముగింపు ఉత్సవాల సందర్భంగా ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో రామడుగుల లక్ష్మణ్ సీపీఐ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపెల్లి వెంకట స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, మేకల దాసు, లింగం రవి, రేగుంట్ల చంద్రశేఖర్, కారుకూరి నగేష్, చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్షినారాయణ, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ బీ కే ఎం యూ జిల్లా కార్యదర్శి గుండా చంద్రామాణిక్యం, డీహెచ్ పీఎస్జిల్లా అధ్యక్షులు డీ ఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజాం, శాంతిఖని కార్యదర్శి మంతెన రమేష్, బెల్లంపల్లి పట్టణ కార్యవర్గ సభ్యులు బండారి శంకర్, బియ్యల ఉపేందర్, బూర్ల సమ్మయ్య, తిరుమలేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....







**హైదరాబాద్ నవంబర్ 15 (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రాగన్నగూడ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని శేరిగూడ గ్రామానికి చెందిన గోగిరెడ్డి పద్మ ముత్యం రెడ్డిల కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి వివాహం దిక్షితతో జరిగింది. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలోని కట్టంగూరు మండలంలోని నల్లకుంటబోళ్ళు గ్రామానికి చెందిన పొన్నెబోయిన వసంత సత్యనారాయణల కుమార్తె స్వాతి రాణి వివాహం రమేష్ ముదిరాజ్ తో జరిగింది ఈ వివాహ వేడుకలకు హాజరై ఆయన నవ వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559